



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY









SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 156 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ శనివారం 15 ఫిబ్రవరి 2025 పేజీలు : 12 వెల : 2/-

### స్థానిక సంస్థల ఎన్నికల పోటీకి

# అందరూ అర్హులే

## ఎక్కువ మంది సంతానం ఉన్నవారు కూడా పోటీకి వీలు కల్పిస్తూ చంద్రబాబు సంచలన నిర్ణయం

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల ఎన్నికపై కీలక నిబంధనను ప్రభుత్వం సడలించింది. ఇద్దరు పిల్లలు కంటే ఎక్కువ మంది సంతానం ఉన్నవారు కూడా స్థానిక ఎన్నికల్లో పోటీకి వీలు కల్పిస్తూ చేసిన చట్టానికి ఆమోద ముద్ర వేసింది. జనాభా నియంత్రణ కోసం పెట్టిన ఆ నిబంధనను ఎత్తివేయాలని సీఎం చంద్రబాబు గతంలోనే నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. దీనిపై తీర్మానాన్ని అసెంబ్లీలో ఆమోదించారు. తాజాగా దీనిపై గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఇకపై ఎంతమంది పిల్లలు ఉన్నా ఎన్నికల్లో పోటీ చేసే వీలు కల్పించినట్లైంది. జనాభా నియంత్రణ కోసమని 90వ దశకంలో ఇద్దరు కన్నా ఎక్కువ మంది పిల్లలు ఉన్న తల్లిదండ్రులు స్థానిక సంస్థల్లో పోటీకి అనర్హులుగా నిబంధనలు తీసుకువచ్చారు. అప్పటి నుంచి పంచాయతీలు, మున్సిపల్, నగర పాలక సంస్థల్లో ఏ ఎన్నిక జరిగినా ఈ నిబంధన పక్కాగా అమలు చేస్తున్నారు. అయితే జనాభా నియంత్రణలో ఈ నిబంధన సత్ఫలితాలిచ్చినా, ప్రస్తుతం జనాభా పెరుగుదల అవసరం ఉండటంతో ఆ నిబంధనను పూర్తిగా ఎత్తివేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం జనన, మరణ నిష్పత్తిలో తేడా ఎక్కువగా ఉంటోంది. జననాల సంఖ్య తగ్గుతుండటం వల్ల భవిష్యత్తులో దేశం వృద్ధులతో నిండిపోయే ప్రమాదం ఉందని ప్రభుత్వం అప్రమత్తమవుతోంది. జననాల రేటు పెరిగేందుకు తగిన ప్రోత్సాహాలు

మిగతా 2



### ఢిల్లీ సీఎం ప్రమాణ స్వీకారానికి

# ముహూర్తం ఫిక్స్

## 15 మంది ఎమ్మెల్యేలతో జాబితా సిద్ధం!

**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** 27 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఢిల్లీలో బీజేపీ అధికారాన్ని చేజిక్కించుకున్న సంగతి తెలిసిందే. 70 అసెంబ్లీ స్థానాలకు గానూ 48 స్థానాల్లో బీజేపీ గెలవగా.. ఆమ్ ఆద్మీ పార్టీ 22 స్థానాలలో విజయం సాధించింది. ఈ క్రమంలో ఢిల్లీలో ప్రభుత్వ ఏర్పాటుకు బీజేపీ సిద్ధమవుతోంది. ఇందుకు సంబంధించిన సన్నాహాలను కమలం పార్టీ మొదలుపెట్టింది. ఢిల్లీ నూతన ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారానికి ముహూర్తం ఖరారైందని తెలిసింది. ఢిల్లీ నూతన సీఎం ప్రమాణ స్వీకారోత్సవం ఫిబ్రవరి 19 లేదా 20న జరిగే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఢిల్లీ శాసనసభా పక్ష సమావేశం ఫిబ్రవరి 17 లేదా 18న జరిగే అవకాశం ఉంది. ప్రధాని నరేంద్ర మోడీ అమెరికా పర్యటనలో ఉన్న సంగతి తెలిసిందే. ఈ పర్యటన ముగించికుని ఇవాళ లేదా రేపు ఉదయానికి ప్రధాని ఢిల్లీకి రానున్నారు. ప్రధాని మోడీ ఢిల్లీకి చేరుకున్న తర్వాత ప్రభుత్వ ఏర్పాటుకు సన్నాహాలు ముమ్మరం అయ్యే అవకాశం ఉంది. ప్రధాని నరేంద్ర మోడీ ఢిల్లీ వచ్చిన వెంటనే ప్రధానితో అమిత్ షా, జేపీ నడ్డా సహా బీజేపీ ముఖ్య నేతలు భేటీ

మిగతా 2

### వైసీపీ నుంచి

# రజనీ విడదల ?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

వైసీపీకి రాజకీయంగా ఏమీ కలసి రావడం లేదు. అధికారంలో ఉన్న టీడీపీ కూటమి ప్రభుత్వం గట్టిగానే వైసీపీని టార్గెట్ చేస్తోంది. వైసీపీ అధినాయకత్వం చెప్పినట్లుగా ఓర్చుకోవడం ఏ నేత వల్లా కావడం లేదు. జస్ట్ అయిదేళ్ళు కళ్ళు మూసుకుంటే అయిపోతాయన్న మాటలు వైసీపీలో చాలా మంది నేతలు పట్టించుకోవడం లేదు. అయిదేళ్ళు అంటే చాలా చూడాలని భయపడుతున్నారు. పైగా ఎక్కడికక్కడ వైసీపీ నేతలను ఆయా నియోజకవర్గాల్లో నియంత్రించేందుకు పెద్ద ఎత్తున

### చంద్రబాబు, కేసీఆర్ వచ్చింది

# యూత్ కాంగ్రెస్ నుంచే!



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో శుక్రవారం జరిగిన యూత్ కాంగ్రెస్ నేతల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత యూత్ కాంగ్రెస్‌పై ఉందన్నారు. పార్టీ కోసం పనిచేసే అందరికీ స్థానిక సంస్థల ఎన్నికల్లో టికెట్లు ఇస్తామన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువత ఎక్కువగా పాల్గొనాలన్నారు. పార్టీలో కష్టపడితే తప్పకుండా ఫలితం ఉంటుందన్నారు. పైసలు ఉంటే ఎన్నికల్లో గెలవరని.. ప్రజా బలం ఉంటే

మిగతా 2

### బీఆర్ఎస్ నేతలకు

# వింత జబ్బుంది

## కవిత, కేటీఆర్‌లకు మరింత ఎక్కువ : కడియం శ్రీహరి



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** బీఆర్ఎస్ నేతలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కడియం శ్రీహరి. స్టేషన్ ఘన్‌పూర్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అధికారం కోల్పోవడంతో బీఆర్ఎస్ నాయకులు మతిభ్రమించి పిచ్చిపిచ్చి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. పదవి, అధికారం లేకుండా సేవ చేసే అలవాటు బీఆర్ఎస్

మిగతా 2


# అమెరికాతో రష్యా ఒప్పందం



**వాషింగ్టన్ :** ప్రధాని నరేంద్ర మోడీ అమెరికా పర్యటన సందర్భంగా రెండు దేశాల మధ్య ముఖ్యమైన ఒప్పందం కుదిరింది. ఇది రష్యాకు పెద్ద దెబ్బ కావచ్చు. శుక్రవారం వైట్ హౌస్ లో ప్రధాని మోడీతో జరిగిన ద్వైపాక్షిక సమావేశం తర్వాత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ.. ఈ ఒప్పందం ప్రకారం అమెరికా త్వరలో భారత్ కు అగ్రశ్రేణి చమురు, గ్యాస్ సరఫరాదారుగా అవతరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంతలో రష్యా భారత్ కు పోటీ ధరకు గ్యాస్ కొనుగోలు చేయడానికి ఆఫర్ ఇచ్చింది. రష్యా డిప్యూటీ ఎనర్జీ మంత్రి పావెల్ సోరోకిన్ మీడియాతో మాట్లాడుతూ.. రష్యా ద్రవీకృత సహజ వాయువు కు పెద్ద

మిగతా 2

# మోడీకి ఎలాన్ మస్క్ గిఫ్ట్!




**వాషింగ్టన్ :** అమెరికా పర్యటనలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తో భేటీ తర్వాత స్పేస్ ఎక్స్ సీఈవో కమ్ అమెరికా ప్రభుత్వ సమర్థత విభాగం డాగ్ కు బాస్ కు కూడా ఉన్న ఎలాన్ మస్క్ ను భారత ప్రధాని మోడీ కలిశారు. మివిధ రంగాల్లో ద్వైపాక్షిక అంశాలపై ఆయనతో సుదీర్ఘంగా చర్చలు జరిపారు. అయితే ఇందులో భారత ప్రధాని నరేంద్ర మోడీకి ఎలాన్ మస్క్ ఓ గిఫ్ట్ ఆఫర్ చేసినట్లు తెలుస్తోంది. అసలే అంతరిక్ష పరిశోధనల్లో దూకుడు ప్రదర్శిస్తున్న భారత్ కు మస్క్ ఇచ్చిన గిఫ్ట్ ఏంటో తెలుసా ? ఎలాన్ మస్క్ తో భేటీలో ప్రధాని నరేంద్ర మోడీ..ఆవిష్కరణ, అంతరిక్ష పరిశోధన, కృత్రిమ మేధస్సు, స్థిరమైన అభివృద్ధితో

మిగతా 2

### కూటమిలో

# ఫొటోల కుస్తీ !



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలోని కూటమి ప్రభుత్వం ఫొటోల వ్యవహారం వివాదంగా మారుతోంది. ప్రస్తుతం కూటమికి సారథ్యం వహిస్తున్న టీడీపీలో అయితే.. ఈ ఫొటోల వ్యవహారం మరింతగా దుమారం రేపుతోంది. రాష్ట్రంలో గత ఏడాది కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. ప్రభుత్వ కార్యాలయాల్లో ఎవరి ఫొటోలు పెట్టాలనే చర్చ తెరమీదికి వచ్చింది. వైసీపీ హయాంలో ప్రతి కార్యాలయంలోనూ అప్పటి ముఖ్యమంత్రి జగన్ ఫొటోలను విధిగా పెట్టారు. అదేసమయంలో ఆయన ఫొటోలను పలు పథకాలపైనా ముద్రించారు. కూటమి సర్కారు వచ్చీరావడంతో జగన్ ఫొటోలు తొలగించింది. వీటిస్థానంలో కూటమిగా బీజేపీ–టీడీపీ–జనసేనను ముందుకు నడిపించిన జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్

మిగతా 2

### వంశీని వదిలిపెట్టం

# పక్కాగా కేసు

## విజయవాడ సీపీ రాజశేఖర్ బాబు వెల్లడి



**విజయవాడ, విశ్వంవాయిస్ న్యూస్ :** వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని పోలీస్ కస్టడీకి తీసుకుంటామని విజయవాడ సీపీ రాజశేఖర్ బాబు వెల్లడించారు. వంశీని కస్టడీకి అప్పగించాలని కోరుతూ కోర్టులో పిటిషన్ వేయనున్నట్లు ఆయన మీడియాకు తెలిపారు. ఈ కేసులో మిగిలిన నిందితులను త్వరలో అరెస్టు చేస్తామన్నారు. గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని

మిగతా 2

### జగన్ 'వ్యూహం'

# సక్సెస్ అయ్యేనా !



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** వైసీపీ అధినేత జగన్.. రాజకీయ అడుగులు నెమ్మదిగా పడుతున్నాయి. అయితే.. అడుగులు నెమ్మదిగా పడినప్పటికీ.. వ్యూహం మాత్రం జోరుగానే ఉందన్న ప్రచారం జరుగుతోంది. గత ఎన్నికల సమయంలో సామాజిక వర్గాల చూసుకుంటే.. కాపులు వైసీపీకి దూరమయ్యారు. వీరు దూరం అవకుండా జగన్ అనేక ప్రయత్నాలు చేశారు. కాపు ఉద్యమ నాయకులను తనవైపు తిప్పుకొన్నారు. అంతేకాదు.. వారితో జనసేన పార్టీపై విమర్శలు కూడా చేయించారన్న వాదన ఉంది. అదే సమయంలో ముద్రగడ పద్మనాభం వంటి కాపు ఉద్యమకారులను పార్టీలో చేర్చుకున్నారు. ఎన్నికల ప్రచారం బాధ్యతలను కూడా అప్పగించారు. అదేసమయంలో కాపు సంక్షేమ సేన అధ్యక్షులు మాజీ ఎంపీ హరిరామ

మిగతా 2

# మన్యంలో ఆగని మందు దందా..



3

### జయలలిత ఆస్తులు తమిళనాడు

# ప్రభుత్వానికి బదిలీ



**చెన్నై :** ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో స్వాధీనం చేసుకున్న మాజీ ముఖ్యమంత్రి జయలలితకు చెందిన అన్ని ఆభరణాలు, భూమి పత్రాలను ఈ రోజు(శుక్రవారం) తమిళనాడు ప్రభుత్వానికి అప్పగించారు. తమిళనాడు ప్రభుత్వానికి అప్పగించిన ఆస్తులలో 27 కిలోల బంగారం, 1116 కిలోల వెండి, భూమి పత్రాలు ఉన్నాయి. జయలలిత నుంచి ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో స్వాధీనం చేసుకున్న ఆస్తులను దర్యాప్తు సమయంలో కర్ణాటక శాసనసభ ఖజానాలో భద్రపరిచారు. ఈ క్రమంలో కర్ణాటక ప్రభుత్వం వద్ద ఉన్న జయలలిత ఆభరణాలు, ఆస్తులను తమిళనాడు ప్రభుత్వానికి అప్పగించాలని కోరుతూ బెంగళూరులోని ప్రత్యేక కోర్టులో కేసు దాఖలైంది. ఈ కేసులో కర్ణాటక

మిగతా 2

### నూతన ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా

# జ్ఞానేష్ కుమార్!



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** ఒదేశ ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ఫిబ్రవరి 18న పదవీ విరమణ చేయనున్నారు. ఈ క్రమంలో జ్ఞానేష్ కుమార్ ను తదుపరి ప్రధాన ఎన్నికల కమిషనర్ గా ఎంపిక చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. దీనికోసం ఫిబ్రవరి 17న ఒక కీలక సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోడీ, న్యాయ శాఖ మంత్రి అర్జున్ మేఘ్వాల్, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ హాజరు కానున్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ పదవికి ఎంపిక కమిటీ ఐదుగురు అభ్యర్థుల పేర్లను పంపుతుంది. సమాచారం ప్రకారం.. ఎంపిక కమిటీ 480 మందికి పైగా అభ్యర్థుల నుంచి ఐదు పేర్లను ఎంపిక చేసింది.

**ముందంజలో జ్ఞానేష్ కుమార్ పేరు :** ప్రధాన

మిగతా 2

# ఎడిటర్ వాయిస్

## చిత్తశుద్ధి చూపాలి

ఏజెన్సీకి రక్షణ కవచమైన 1/70 చట్ట పరిరక్షణ కోసం ఆదివాసీ ప్రజానీకం ఉద్యమించిన తీరు శ్లాఘనీయం. ఆదివాసీ అఖిలపక్ష రాజకీయ, ప్రజాసంఘాలు రెండురోజుల మన్యం బంద్‌కు పిలుపునిస్తే ఉద్యమ తీవ్రతతో 24 గంటలు గడవకముందే ముఖ్యమంత్రి స్పందించి ఆ చట్టాన్ని కొనసాగిస్తామంటూ హామీ ఇవ్వాల్సి వచ్చింది. దీంతో రెండవరోజు బంద్‌ను విరమిస్తున్నట్లు ఆందోళనకారులు ప్రకటించారు. ఇంతటి పోరాటపటిమ చూపిన ప్రజానీకానికి, వారిని నడిపించిన వివిధ ప్రజాసంఘాలకు, పక్షాలకు అభినందనలు. ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకోసం భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తిని గిరిజన ప్రజానీకం కొనసాగించాల్సి వుంటుంది. మన్యం బంద్‌కు పార్టీ అభిమానాలకు అతీతంగా గిరిజనం కదిలారు. విద్యార్థులు, యువత రోడ్లమీదకు వచ్చారు. సామాన్య ప్రజానీకం కూడా ఎక్కడికక్కడ బంద్‌లో భాగస్వామ్యమైంది. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలతో పాటు, హెూటళ్లు,, దుకాణాలను స్వచ్ఛందంగా మూసి వేశారు. వాహనాలు నిలిచిపోయాయి. నిరసనలు, బైఠాయింపులతో ఏజెన్సీ ప్రాంతం మారుమ్రోగింది. తమ మనుగడకు మూలమైన వివిధ ఏజెన్సీ చట్టాల అమలు, పరిరక్షణ విషయంలో గిరిజన ప్రజానీకంలో నెలకొన్న ఆందోళనే బంద్ పిలుపునకు ఈ స్థాయిలో స్పందన రావడానికి కారణం. ఈ వాస్తవాన్ని విస్మరించి ఎవరో తప్పుడు ప్రచారం చేసి, అపోహలు సృష్టిస్తున్నట్లు ముఖ్యమంత్రి ఎక్స్‌లో చేసిన పోస్టులో పేర్కొనడం విడ్డూరంగా ఉంది. కొద్ది రోజుల క్రితం కార్పొరేట్లకు ఏజెన్సీని అప్పచెప్పడానికి వీలుగా 1/70 చట్టాన్ని సవరించాలంటూ రాష్ట్ర స్పీకర్ అయ్యన్నపాత్రుడు చేసిన వ్యాఖ్యలు గిరిజనులు ఆగ్రహంతో రోడ్డెక్కడానికి తక్షణ కారణం. స్పీకర్ వ్యాఖ్యలపై చర్చలు, నిరసనలు జరుగుతున్న సమయంలో కిమ్మనకుండా ఊరుకోవడం, బంద్ పిలుపు తరువాత కూడా అణచివేత చర్యలకు, ముందస్తు అరెస్టులకు దిగడం పట్ల సర్కారు ఆత్మశోధన చేసుకోవాలి. నిజానికి దేశ వ్యాప్తంగా అటవీ ప్రాంతాలపై కార్పొరేట్ల కన్ను ఇప్పటిది కాదు. మైనింగ్ కోసమో, టూరిజం పేరుతోనో పచ్చటి అడవులను కబళించడానికి ఎప్పటినుండో ఆ శక్తులు పావులు కదుపుతున్నాయి. వామపక్షాల చొరవతో రూపొందిన అటవీ హక్కుల చట్టంతో పాటు ఏజెన్సీ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్ రెగ్యులేషన్ యాక్టు (1/70), అటవీ సంరక్షణ చట్టం, పంచాయతీ రాజ్ ఎక్స్‌టెన్షన్ టు షెడ్యూల్డ్ ఏరియాస్ యాక్టు (పెసా) వంటివి వారి ప్రయత్నాలకు అడ్డుగా ఉన్నాయి. కేంద్రంలో నరేంద్రమోడీ నేతృత్వంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడిన తరువాత వీటిని నీరుగార్చి, అటవీ భూములను కార్పొరేట్లకు కట్టబెట్టే ప్రక్రియను ప్రారంభించింది. మోడీ ప్రభుత్వం చేపడుతున్న ఈ గిరిజన వ్యతిరేక కార్యక్రమాలను టిడిపి ఏనాడూ ఖండించకపోగా, ఇటీవల అటవీ సంరక్షణ చట్టానికి ప్రతిపాదించిన సవరణలను పార్లమెంటులో బలపరిచింది. టిడిపి కూటమి ప్రభుత్వం విడుదల చేసిన విజన్ 2047 డాక్యుమెంటుతో పాటు అనుబంధ పాలసీల్లోనూ కార్పొరేట్లకు భూ పందేరమే కీలకం కావడం, ఏజెన్సీ ప్రాంతానికీ అందులో పెద్ద పీట వేయడం గమనార్హం. ఈ పాలసీలు విడుదలైన తరువాతే అయ్యన్నపాత్రుడు వంటి నేతలు ఏదో ఒక సాకుతో గిరిజనుల హక్కులపై దాడికి తెగబడుతున్నారు. గత వైసిపి ప్రభుత్వం అదానీ సంస్థలకు, తాజాగా రాష్ట్ర మంత్రివర్గం నవయుగ వంటి సంస్థలకు ఏజెన్సీ ప్రాంతంలో హైడ్రో, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వడం కూడా గిరిజనులకు, అటవీ భూములకు పొంచి ఉన్న ముప్పునకు నిదర్శనం. ఒకదాని తరువాత ఒకటిగా చోటుచేసుకుంటున్న ఈ పరిణామాలే గిరిజనుల్లో భయాందోళనలకు, ఆగ్రహానికి కారణమవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా అడవిబిడ్డల్లో నెలకొన్న భయాందోళనలను పూర్తిగా తొలగించాలి. త్వరలో జరగనున్న బడ్జెట్ సమావేశాల్లో అసెంబ్లీ వేదికగా 1/70తో సహా ఇతర అటవీ చట్టాల పట్ల ప్రభుత్వ వైఖరిని ముఖ్యమంత్రి విస్పష్టంగా ప్రకటించాలి. ఈ ప్రాంతంలో జరిగే ఉద్యోగ, ఉపాధ్యాయ నియామకాలను 100 శాతం గిరిజనులకే రిజర్వ్ చేస్తూ జిఓ నెంబర్ 3ని పునరుద్ధరించాలి. ఆదివాసీ స్పెషల్ డిఎస్‌సిని నిర్వహించాలి. గిరిజనుల ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక వికాసానికి అవసరమైన అన్ని చర్యలను తీసుకోవడం ద్వారా చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే!



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటిపేజీ తరువాయి)

## ముహూర్తం ఫిక్స్

కానున్నట్లు తెలుస్తోంది. ప్రధాని మోడీతో చర్చలు జరిపి ఈ నెల 17, 18 తేదీల్లో శాసనసభా పక్ష సమావేశం ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి అభ్యర్థిని ఎన్నుకోనున్నారు. 19 లేదా 20న ఢిల్లీ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం జరిగే అవకాశం ఉంది. గెలిచిన 48 మంది ఎమ్మెల్యేలలో 15 మంది పేర్లను షార్ట్ లిస్ట్ చేశారు. వారిలో తొమ్మిది మందిని ముఖ్యమంత్రి, మంత్రులు, స్పీకర్ పదవులకు ఎంపిక చేస్తారు. ఈ సారి ఢిల్లీ ఎన్నికల్లో ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియాతో సహా ఆ పార్టీ కీలక నాయకులు పరాజయం పాలయ్యారు. మరోవైపు ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించకుండానే ఎన్నికల బరిలోకి దిగిన బీజేపీ.. ప్రభుత్వ అధిపతిని నిర్ణయించడానికి ఉన్నత స్థాయి సమావేశాలను ప్రారంభించింది. ఐదుగురు నాయకులు కీలక పోటీదారులుగా ఉద్భవించారు. న్యూఢిల్లీ అసెంబ్లీ స్థానంలో ఆప్ అధినేత కేజ్రీవాల్ ను ఓడించిన పర్వేష్ వర్మ.. ఢిల్లీలో ముఖ్యమంత్రి అభ్యర్థిత్వానికి పోటీ పడేవారి జాబితాలో ముందున్నారు. ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా పని చేసిన సీనియర్ బీజేపీ నేత విజయేందర్ గుప్తా, గతంలో రాష్ట్ర అధ్యక్షుడిగా పని చేసిన కీలక బ్రాహ్మణ నేత సతీష్ ఉపాధ్యాయ్, కేంద్ర నాయకులతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్న ఢిల్లీ బీజేపీ ప్రధాన కార్యదర్శి ఆశిష్ సూద్, వైశ్య సమాజానికి చెందిన ఆర్ఎస్ఎస్ నేత జితేంద్ర మహాజన్ ఇతర పోటీదారులుగా ఉన్నారు.

## అమెరికాతో రష్యా ఒప్పందం

మార్కెట్ అని అన్నారు. ఆంక్షలు ఉన్నప్పటికీ రష్యా తన సహజ వాయువు ఉత్పత్తిని ఎగుమతులను పెంచుకుంటోందని ఆయన అన్నారు. న్యూఢిల్లీలో జరిగిన ఇండియా ఎనర్జీ వీక్ లో ఆయన మాట్లాడుతూ. ఇంతకు ముందు భారత్ తో ఒప్పందం కుదుర్చుకోవడానికి తగినంత ద్రవీకృత సహజ వాయువు రష్యా దగ్గర లేదని.. కానీ ఇప్పుడు ఇలా కాదన్నారు. ఇప్పుడు మా ఎల్ఎన్జీ మార్కెట్ ను విస్తరిస్తున్నామని.. కొత్త ప్రాజెక్టులను ప్రారంభిస్తున్నామన్నారు. భారత్ ప్రధాన వాణిజ్య భాగస్వామిగా మారుతుందని ఆశిస్తున్నామన్నారు. రష్యాపై అమెరికా, దాని మిత్రదేశాలు ఆంక్షలు పెంచుతున్నప్పటికీ.. రష్యా తన భాగస్వాములతో వాణిజ్యాన్ని కొనసాగిస్తుందని ఆయన అన్నారు. రష్యా భారత్ కు తక్కువ ధరలకు ఎగుమతి చేస్తుందని కూడా ఆయన చెప్పారు. ఆంక్షల వంటి చట్టవిరుద్ధమైన పద్ధతులను కలిగి ఉండనంత వరకు తాము స్వేచ్ఛా మార్కెట్లో పోటీ పడడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

భారత్ తన సహజ వాయువు అవసరాలలో 50 శాతం దిగుమతి చేసకుంటుంది. భారత్ కు గ్యాస్ ఎగుమతి చేసే దేశాలలో ఖతార్, అమెరికా అగ్రస్థానంలో ఉన్నాయి. 2013-30 మధ్య భారత్ సహజ వాయువు వినియోగం 60 శాతం పెరుగుతుందని అంచనా. అటువంటి పరిస్థితిలో దేశీయ అవసరాలను తీర్చడానికి భారత్ గ్యాస్ దిగుమతులను పెంచాల్సి ఉంటుంది. భారత్ ప్రస్తుతం ఎల్ఎన్జీని దిగుమతి చేసుకోవడానికి ఏడు ఎల్ఎన్జీ టెర్మినల్స్ ను కలిగి ఉంది. వీటి సామర్థ్యం సంవత్సరానికి దాదాపు 47.7 మిలియన్ మెట్రిక్ టన్నులు. భారత్ లో ఎల్ఎన్జీకి పెరుగుతున్న డిమాండ్ కారణంగా ఎగుమతులను పెంచాల్సి ఉంటుందని అంతర్జాతీయ ఇంధన సంస్థ చెబుతోంది. ప్రపంచంలోని అతిపెద్ద గ్యాస్ ఎగుమతిదారులలో ఒకటైన రష్యా.. గత సంవత్సరం రికార్డు స్థాయిలో 33.6 మిలియన్ మెట్రిక్ టన్నుల ఎల్ఎన్జీని విక్రయించింది. అందులో సగానికి పైగా యూరోపియన్ యూనియన్ కు విక్రయించిందని విశ్లేషకులు వెల్లడించారు.

అమెరికాతో ఒప్పందం.. రష్యా ఆఫర్.. భారత్ ఏ వైపు?

గురువారం నాడు అమెరికా, భారత్ మధ్య చమురు, గ్యాస్క కు సంబంధించి ఒక ఒప్పందం కుదిరిన సమయంలో రష్యా గ్యాస్ కు సంబంధించి ఈ ఆఫర్ వచ్చింది. భారత్ తన ముడి చమురులో ఎక్కువ భాగాన్ని రష్యా నుంచే కొనుగోలు చేస్తుంది. అమెరికా రష్యాను భర్తీ చేయాలని కోరుకుంటోంది. ఈ ఒప్పందం గురించి ట్రంప్ మాట్లాడుతూ.. భారత్ అమెరికా నుంచి గరిష్టంగా చమురు, గ్యాస్ కొనుగోలు చేయాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ఈ సమావేశం తర్వాత భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ మీడియాతో మాట్లాడుతూ.. అమెరికా నుంచి మనం దాదాపు 15 బిలియన్ డాలర్ల విలువైన ఇంధనం కొనుగోలు చేయాలని భావిస్తున్నట్లు చెప్పారు. ఓ వైపు అమెరికా భారత్ కు అగ్రశ్రేణి చమురు, గ్యాస్ సరఫరాదారుగా ఎదగాలని కోరుకుంటుండగా.. మరోవైపు రష్యా భారత్ కు సాపేక్షంగా తక్కువ ధరలకు చమురును అందిస్తోంది. తక్కువ ధరలకు గ్యాస్‌ను కూడా అందిస్తోంది. అమెరికా, రష్యాలతో పోటీపడితే భారత్ చౌక ధరలోనే గ్యాస్ పొందగలదు. అటు అమెరికా, ఇటు రష్యాలతో భారత్ కు లాభం చేకూరే అవకాశం ఉంది.

## మోడీకి ఎలాన్ మస్క్ గిఫ్ట్!

సహా పలు కీలక రంగాలలో భారత్, అమెరికా సంస్థల మధ్య సహకారం బలోపేతం చేయడంపై చర్చించారు. అలాగే అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు, వ్యవస్థాపకత, సుపరిపాలనలో సహకారాన్ని మరింతగా పెంచుకోవడానికి ఉన్న అవకాశాలను కూడా చర్చించుకున్నారు. ఇందులోనే ఇప్పటికే అంతరిక్షంలో ఉన్న తన స్టార్ షిప్ కు వాడిన ఓ సాంకేతిక పరిజ్ఞానాన్ని భారత్ కు ఇచ్చేందుకు మస్క్ అంగీకరించినట్లు తెలుస్తోంది. అయితే దీనిపై త్వరలో ప్రకటన రానుంది. ఎలాన్ మస్క్ కు చెందిన స్పేస్ ఎక్స్ స్టార్‌షిప్ హీట్‌షీల్డ్ టైల్స్ వాతావరణంలోకి తిరిగి వచ్చేటప్పుడు దాన్ని రక్షించడానికి వీలుగా రూపొందించారు. షట్కోణంలో ఉండే సిరామిక్ టైల్స్ అంతరిక్ష నౌక భూమికి తిరిగి వచ్చినప్పుడు తీవ్ర ఉష్ణోగ్రతలను తట్టుకుంటుంది. సిలికా-ఆధారిత సిరామిక్‌తో తయారు చేసిన ఈ టైల్స్ స్పేస్ షటిల్ టైల్స్‌ను పోలి ఉంటాయి. అంతకంటే బలమైనది, మరింత వేడి-నిరోధకతను ఇది కలిగి ఉంటుందని తెలుస్తోంది. లోపలవైపు నౌకను చల్లగా కూడా ఉంచుతాయి. దీన్ని ఇప్పుడు భారత్ కు ఇచ్చేందుకు మస్క్ అంగీకరించినట్లు సమాచారం. భారత్ లో శాటిలైట్ ఇంటర్నెట్‌కు సంబంధించిన రెగ్యులేటరీ విషయాలపై ప్రత్యేకంగా స్పేస్‌ఎక్స్ స్టార్‌లింక్ సేవలపై జరిగిన చర్చల నేపథ్యంలో ఈ పరిణామం చోటు చేసుకుంది. భారత్ లో శాటిలైట్ ఇంటర్నెట్ కోసం మస్క్ ఇప్పుడు రిలయన్స్ జియోతో పోటీ పడుతున్నారు.

## రజనీ విడదల ?

ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇదిలా ఉంటే మాజీ మంత్రి చిలకలూరిపేట కు చెందిన వైసీపీ మహిళా నాయకురాలు విడదల రజనీ మీద కేసులు నమోదు అవుతూండడంతో ఒక స్ట్రాంగ్ వార్నింగ్ ని ఆమె మాజీ మంత్రి చిలకలూరిపేట టీడీపీ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుకు ఇచ్చారు. అయితే అంతకు పది రెట్లు అక్కడ నుంచి ఆయన బిగ్ సౌండ్ చేశారు. దీంతో వార్ అన్నది చాలా క్లియర్ గా ఉంది అని అర్థమవుతోంది. అధికార పార్టీ దూకుడుని తట్టుకోవడం కష్టమే అన్న భావన కూడా వ్యక్తం అవుతోంది. ఈ క్రమంలో విడదల రజనీ వైసీపీని వీడుతారు అన్న ప్రచారం పెద్ద ఎత్తున ఊపందుకుంది. ఆమె రెండు రోజుల క్రితమే జగన్ అధ్యక్షతన జరిగిన ఉమ్మడి గుంటూరు జిల్లా పార్టీ మీటింగుకు హాజరు అయ్యారు. దాంతో ఆమె స్ట్రాంగ్ గా నిలబడతారు అని అనుకున్నారు. కానీ ఆమె జనసేనలో చేరేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు అని అంటున్నారు. ఆమె భర్తది కాపు సామాజిక వర్గం కావడంతో ఆమె కాపు కార్డు ఉపయోగించుకుని జనసేనలో చేరుతారని అంటున్నారు. రాజకీయంగా ఆమె పార్టీని మారడానికి ఈ సామాజిక అస్త్రం ముఖ్యమవుతుందని అంటున్నారు. ఈ మేరకు వైసీపీ నుంచి జనసేనలో చేరిన కీలక నేత మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డితో ఆమె చర్చలు జరుగుతున్నారు అన్న ప్రచారం అయితే సాగుతోంది. జనసేనలో చేరడం ద్వారా వచ్చే ఎన్నికల్లో కూటమి నుంచి పోటీ చేయడానికి గట్టి హామీని కోరుకుంటున్నారు. అయితే జనసేన అప్పట్లో ఆమె మీద విమర్శలు చేస్తూ వచ్చింది. ఆమె మంత్రిగా ఉన్న సమయంలో పాలన ఏమీ చేయలేదని కూడా కామెంట్స్ చేస్తూ వచ్చింది. అయితే రాజకీయాల్లో ఇవన్నీ మామూలే కాబట్టి ఆమెను చేర్చుకునే అవకాశాలు కూడా ఉన్నాయని అంటున్నారు. ఆమె ఆర్థికంగా బలవంతురాలు. అలాగే సామాజిక వర్గం పరంగా బీసీ నేత, అటు కాపు కార్డు కూడా ఉంది. దాంతో ఆమెని తీసుకోవడానికి జనసేన వైపు నుంచి గ్రీన్ సిగ్నల్ వస్తే కనుక ఆమె వైసీపీ నుంచి విడుదల అవుతారు అని అంటున్నారు. విడదల రజనీ వంటి అంగబలం అర్థబలం కలిగిన నేత పార్టీని వీడితే అది వైసీపీకి రాజకీయంగా భారీ షాక్ అనే అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో. ఈ రాజకీయ పుకారులో నిజమెంత ఉందో తేలాల్సి ఉంది.

## యూత్ కాంగ్రెస్ నుంచే!

గెలుస్తారని సీఎం రేవంత్ అన్నారు. పార్టీ కోసం కష్టపడకుండా కేవలం నాయకుల చుట్టూ తిరిగితే మాత్రం పదవులు రావని అన్నారు. గల్లీ నుంచి పోరాడితేనే ఢిల్లీ వరకు ఎదిగే అవకాశం వస్తుందని సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, ఏపీ సీఎం, టీడీపీ అధినేత చంద్రబాబుపై కీలక వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు, కేసీఆర్ యూత్ కాంగ్రెస్ నుంచే వచ్చారని.. వీరితోపాటు పార్టీలోని అగ్రనాయకులంతా వచ్చారని.. అది యూత్ కాంగ్రెస్ పవర్ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ బలం, బలగమని.. యూత్ కాంగ్రెస్ శక్తి ఏమిటో తమకు తెలుసని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంలో యూత్ కాంగ్రెస్ కీలక పాత్ర పోషించిందని సీఎం రేవంత్ అన్నారు. కష్టపడి పనిచేస్తే పార్టీ తగిన గుర్తింపు ఇస్తుందన్నారు.

## అందరూ అర్హులే

ఇవ్వాలని నిర్ణయించింది. ఈ పరిస్థితుల్లో నాలుగో సారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన సీఎం చంద్రబాబు.. రాష్ట్రంలో జననాల రేటు తగ్గిన విషయాన్ని గుర్తించారు. భవిష్యత్తులో ఎదుర్కోబోయే సవాళ్లకు సిద్ధంగా ఉండేలా దంపతులు ఎక్కువ మంది పిల్లలను కనేలా ప్రోత్సహించాలని భావించారు. ముందుగా స్థానిక సంస్థల ప్రాతినిధ్యానికి అడ్డుగా ఉన్న ఆ నిబంధనను తొలగించారు. దీనిపై అసెంబ్లీలో చర్చించి బిల్లును ఆమోదించారు. అనంతరం న్యాయశాఖకు రిఫర్ చేశారు. దీనిపై ఎలాంటి వివాదాలు రాకుండా, నిర్ణయం తీసుకునే బాధ్యతను న్యాయశాఖకు అప్పగించారు. బిల్లుపై సమగ్ర అధ్యయనం చేసిన న్యాయశాఖ ఇద్దరి కంటే ఎక్కువ మది పిల్లలు ఉంటే స్థానిక సంస్థల్లో అనర్హులన్న నిబంధనను తొలగించింది. ఈ మేరకు న్యాయశాఖ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. రాష్ట్రంలో 2026-27లో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో దాదాపు నాలుగు దశాబ్దాలుగా పోటీకి దూరమైన చాలా మంది ఈ సారి తమ తలరాతను పరీక్షించుకునే అవకాశం దక్కిందని సంబరపడుతున్నారు.

## వింత జబ్బుంది

నేతలకు లేదన్నారు. మీడియా సమావేశాల్లో ప్రభుత్వంపై దుమ్మెత్తిపోయడమే ప్రతిపక్షాలు లక్ష్యంగా పెట్టుకున్నాయని కడియం శ్రీహరి విమర్శించారు. ఉపఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికలను ఎదుర్కోవడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందన్నారు. తెలంగాణ ఏర్పడ్డాక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసిన బీఆర్ఎస్ నాయకులు ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. మళ్లీ అధికారంలోకి ఎవరు రావాలనేది అప్పుడు ప్రజలు నిర్ణయిస్తారని కడియం శ్రీహరి చెప్పారు. ఇప్పుడే తొందరపడి..

## ఫొటోల కుస్తీ !

కల్యాణ్‌ల ఫొటోలు పెట్టాలని సీఎం చంద్రబాబు నిర్దేశించారు. దీంతో ప్రస్తుతం అన్ని శాఖల కార్యాలయాలు, కలెక్టర్ ఆఫీసుల్లోనూ.. చంద్రబాబు, పవన్ కల్యాణ్‌ల ఫొటోలు దర్శనమిస్తున్నాయి. ఇది గత కొన్నాళ్లుగా అన్ని ఆఫీసుల్లోనూ కనిపిస్తోంది. అయితే.. ఇప్పుడు బీజేపీ నుంచి కూడా ఫొటోల ప్రకటనలు వస్తున్నాయి. విశాఖ స్టీల్ ప్లాంటును ప్రైవేటు పరం కాకుండా ఉంచడంతోపాటు.. ఇటీవల బడ్జెట్‌లోనూ ఏపీకి సంబంధించి కీలక ప్రతిపాదనలు చేసిన తమ నేతలకు కూడా ప్రాధాన్యం ఉండాలని బీజేపీ నాయకులు కోరుతున్నారు. ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోడీ ఫొటోను కూటమి ప్రభుత్వం అన్ని కార్యాలయాల్లోనూ పెట్టించాలని పట్టుబడుతున్నారు. అయితే.. ప్రస్తుతం గవర్నర్ కార్యాలయాల్లో మాత్రమే పీఎం ఫొటోలు ఉంటున్నాయి. మిగిలిన ఆఫీసుల్లో సీఎం, డిప్యూటీ సీఎం ఫొటోలే ఉంటున్నాయి. దీంతో తమ నాయకుడు నరేంద్ర మోడీ ఫొటోను కూడా జోడించాలని కమల నాథులు కోరుతున్నారు. ఇదిలావుంటే.. టీడీపీ నేతల వాదన మరోలా ఉంది. రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఫొటోను కూడా కార్యాలయాల్లో ఏర్పాటు చేయాలన్నది వారి డిమాండ్‌గా ఉంది. పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు 3 వేల కిలో మీటర్లకు పైగానే నారా లోకేష్ పాదయాత్ర చేశారని.. పార్టీని అధికారంలోకి తీసుకురావడంతోపాటు.. ప్రభుత్వాన్ని కూడా ఏర్పాటు చేయడంలో ఆయన పాత్ర ఉందని అంటున్నారు. ఈ నేపథ్యంలోనే నారా లోకేష్ ఫొటో పెట్టాలన్న డిమాండ్ వినిపిస్తోంది.

## పక్కాగా కేసు

వంశీపై కఠిన చర్యలకు ప్రభుత్వం పక్కా వ్యూహం రచిస్తోందని టాక్ వినిపిస్తోంది. కిడ్నాప్ కేసులో వంశీని అరెస్టు చేసిన పోలీసులు విచారణ పేరుతో ఆయనను కస్టడీకి తీసుకునే అవకాశం ఉంది. వంశీపై దాదాపు 16 కేసులు పెండింగులో ఉన్నాయి. ఈ కేసుల్లో కూడా ఆయనపై చర్యలు తీసుకునేందుకు అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. ప్రస్తుతం రిమాండ్ ఖైదీగా జిల్లా జైలులో ఉన్న వంశీని కస్టడీకి ఇప్పించాలని కోరుతూ పోలీసులు పిటిషన్ దాఖలు చేయనున్నారని చెబుతున్నారు. వంశీ అరెస్టుకు కారణమైన కిడ్నాప్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో మిగిలిన నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు. ప్రస్తుతానికి వంశీతోపాటు మరో ఇద్దరు అరెస్టు అయిన విషయం తెలిసిందే. నేరం ఎలా జరిగింది? టీడీపీ ఆఫీసుపై దాడి కేసు ఉపసంహరించుకునేలా బాధితుడిపై ఎవరెవరు ఒత్తిడి తెచ్చారు? వారికి ఎవరు సహకరించారు? వంటి అంశాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. సాంకేతిక ఆధారాలు సేకరించడంతోపాటు మిగిలిన నిందితులకు ఎవరు షెల్టర్ ఇచ్చే అవకాశం ఉందన్న కోణంలోనూ దర్యాప్తు జరుపుతున్నారు. కిడ్నాప్ కేసు నుంచి వంశీ తప్పించుకోలేరని సీపీ రాజశేఖర్ బాబు స్పష్టం చేయడంతో ఆయనకు బెయిల్ ఇప్పట్లో లభిస్తుందా? అనేది కూడా చర్చనీయాంశమవుతోంది. మరోవైపు వంశీని బయటకు తెచ్చేందుకు ఆయన భార్య పంకజశ్రీ న్యాయవాదులను సంప్రదిస్తున్నారు. వైసీపీ నేతలు కూడా న్యాయ సహాయం చేసేందుకు ముందుకు వస్తున్నారు. దీంతో ఈ కేసులో వంశీ భవితవ్యంపై సస్పెన్స్ కొనసాగుతోంది.

వల్లభనేని వంశీ అరెస్ట్ పై మంత్రులు వంగలపూడి అనిత, సవిత షాకింగ్ కామెంట్స్!

గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్టు పైన ఏపీలో ఆసక్తికర చర్చ జరుగుతుంది .తాజాగా వల్లభనేని వంశీ అరెస్టు పైన ఏపీ హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన అరెస్ట్ సక్రమమేనని ఆమె పేర్కొన్నారు. ఆయన అరెస్ట్ లో తనకు కర్మ సిద్ధాంతం కనిపిస్తోందని వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. వంశీ అరెస్ట్ పై హెూం మంత్రి అనిత ఏమన్నారంటే వల్లభనేని వంశీ అరెస్టుకు సంబంధించి అన్ని ఆధారాలు ఉన్నాయని కేసులు పెట్టి అరెస్టు చేసే విషయంలో జాగ్రత్తగానే పోలీసులు వ్యవహరిస్తారని హెూం మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. ఇక వైసిపి నేతలు ఏపీ డిజిపి హరీష్ కుమార్ గుప్తా అపాయింట్మెంట్ ఇవ్వలేదని చెబుతున్నారని నిన్న డీజీపీ బిజీగా ఉండొచ్చు అంతమాత్రాన ఆరోపణలు చేయడం కరెక్ట్ కాదు అన్నారు. అయినా ఈ ఎనిమిది నెలల్లో వైసినేతలు డిజిపిని ఎన్నిసార్లు కలవలేదో చెప్పాలన్నారు. హెూం శాఖకు ప్రత్యేకంగా కేటాయింపులపై వంగలపూడి అనిత ఇక ఇదే సమయంలో విజయనగరంలో మంత్రి గుమ్మడి సంధ్యారాణి పీఎస్ఓ బుల్లెట్ బ్యాగ్ మిస్ కావడం దురదృష్టకరమని దానిపై విచారణ కొనసాగుతుందని వంగలపూడి అనిత వెల్లడించారు. అయితే బడ్జెట్లో ప్రజల రక్షణే ప్రాధాన్యతగా హెూం శాఖకు ప్రత్యేకంగా కేటాయింపులు రానున్నాయని వంగలపూడి అనిత పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వ నిధులు రాబట్టడం పైన ప్రత్యేక కసరత్తు చేస్తున్నామన్నారు. వంశీ అరెస్ట్ పై స్పందించిన మంత్రి సవిత గత ప్రభుత్వం హెూంశాఖకు సంబంధించి 94 కేంద్ర ప్రభుత్వ పథకాలను పక్కన పెట్టిందని ఇప్పుడు తమ హయాంలో 73 పథకాలను పునరుద్ధరించామని హెూం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. టిడిపి పార్టీ ఆఫీస్ పై దాడి చేయడం కేసు పెట్టిన వారిని బెదిరించడం వంటి చర్యలు దారుణమని ఆమె మండిపడ్డారు.

**మహిళలను అవమానించిన రాజ్యాలే కూలిపోయాయి: మంత్రి సవిత**

అసెంబ్లీలో చంద్రబాబు సతీమణిని ఘోరంగా అవమానించారని గుర్తుచేసి ఆగ్రహం వ్యక్తం చేశారు. వల్లభనేని వంశీ విషయంలో చట్టం తన పని తాను చేసుకుపోతుందని సవిత పేర్కొన్నారు. అసెంబ్లీలో నాటి సీఎం పైసాచిక ఆనందం పొందారని, మహిళలను అవమానించిన రాజ్యాలే కూలిపోయాయని దీనికి మన పురాణాలే సాక్ష్యమని మంత్ర సవిత గుర్తు చేశారు. జగన్ చెల్లిని, తల్లిని ఎన్నికల్లో వాడుకొని వదిలేసాడని బాబాయి పై గొడ్డలి వేటు వేశాడని మంత్రి సవిత అభిప్రాయం వ్యక్తం చేశారు.

## జగన్ 'వ్యూహం' సక్సెస్ అయ్యేనా !

జోగయ్య కూడా.. పరోక్షంగా వైసీపీకి సహకరించారన్న విమర్శలు వచ్చాయి. ఇక, ఇంత చేసినా కాపుల ఓటు బ్యాంకు మాత్రం వైసీపీ వైపు పడకపోవడం గమనార్హం. ఇక, ఆ తర్వాత.. కాపు నాయకులు కూడా. పార్టీకి రాంరాం చెప్పారు. కొందరు దూరంగా ఉండగా.. మాజీ మంత్రి ఆళ్ల నాని వంటి వారు వైసీపీకి దూరమయ్యారు. తాజాగా ఆళ్ల టీడీపీ కండువా కప్పుకొన్నారు. కట్ చేస్తే.. మరోవైపు కాపు ఓటు బ్యాంకు పూర్తిగా జనసేనకు అనుకూలంగా మారిందన్న వాదన కూడా బలపడుతోంది. ఇప్పటికిప్పుడు పవన్ పై వ్యతిరేకత పెరగదు. ఇప్పటి వరకు వచ్చింది ఒక్క చాన్సే కదా! అనే పాజిటివ్ టాక్ పవన్ విషయంలో వినిపిస్తోంది. అంటే.. ఎలా చూసుకున్నా.. జగన్ కు కాపుల మద్దతు దూరమవుతోందని స్పష్టంగా తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే కాపులను మచ్చిక చేసుకునేందుకు జగన్ ప్రయత్నాలు ప్రారంభించారు. దీనిలో భాగం గానే కాపులకు పదవులు ఇచ్చే ప్రక్రియకు శ్రీకారం చుట్టారన్న చర్చ తెరమీదికి వచ్చింది. దాడిశెట్టి రాజా, కురసాల కన్నబాబు వంటివారికి తాజాగా పదవులు ఇవ్వడం.. వారికి పార్టీలో ప్రాధాన్యం పెంచడం వంటివి కాపులను బుజ్జగించేందుకేనని అంటున్నారు పరిశీలకులు. కానీ, గ్రౌండ్ లెవిల్లో చూసుకుంటే.. కాపుల మనసులో పవన్ గూడుకట్టుకుని ఉండడం.. ఆయనపై ఎక్కడా వ్యతిరేకత లేకపోవడం.. వంటివి జగన్ వ్యూహానికి బెడిసి కొడుతున్నాయి.

## ప్రభుత్వానికి బదిలీ

ప్రభుత్వానికి చట్టపరమైన ఖర్చులుగా రూ.5కోట్లు చెల్లించిన తర్వాత ఆభరణాలను తిరిగి తీసుకోవచ్చని కోర్టు గత సంవత్సరం తీర్పు ఇచ్చింది. దీపక్, దీపల కేసులు ఇలా.. ఇదిలా ఉండగా.. జయలలిత సోదరుడు జయకుమార్ కుమారుడు దీపక్, కుమార్తె దీప ఆ ఆస్తులు తమవేనని కర్ణాటక హైకోర్టులో కేసు వేశారు. ఫలితంగా బెంగళూరు ప్రత్యేక కోర్టు ఆదేశంపై మధ్యంతర స్టే విధించబడింది. ఈ కేసు హైకోర్టు విచారణలో ఉండగా.. జనవరి 13న కర్ణాటక హైకోర్టు దీపక్, దీపల పిటిషన్లను తిరస్కరించింది. అనంతరం జనవరి 29న బెంగళూరు ప్రత్యేక కోర్టు జయలలితకు చెందిన అన్ని ఆభరణాలు, భూమి పత్రాలు, ఇతర వస్తువులను ఫిబ్రవరి 14, 15 తేదీల్లో తమిళనాడు అవినీతి నిరోధక శాఖకు అప్పగించాలని ఆదేశించింది. జస్టిస్ మోహన్ తన తీర్పులో.. "తమిళనాడు ప్రభుత్వం తగిన పోలీసు రక్షణతో వచ్చి ఆభరణాలతో నిండిన ఇనుప పెట్టెను తీసుకువెళ్లాలి."అని ఆదేశించారు. ఈ క్రమంలో ఆస్తులను కోర్టు, ప్రభుత్వ అధికారుల సమక్షంలో తమిళనాడు ప్రభుత్వానికి అప్పగించారు. ఈ విలువైన వస్తువులను స్వీకరించడానికి తమిళనాడు హెూంశాఖ సంయుక్త కార్యదర్శి కోర్టుకు హాజరయ్యారు. కట్టుదిట్టమైన భద్రత మధ్య ట్రెజరీ అధికారులు ఆస్తులను జాగ్రత్తగా అప్పగించారు. ఆ ఆస్తులకు సంబంధించిన రికార్డులను నమోదు చేసే మొత్తం ప్రక్రియను తమిళనాడు అధికారులు వీడియో రికారింగ్ చేశారు. ఈ మొత్తం ప్రక్రియ ఒక మూసి ఉన్న గదిలో జరిగింది. చట్టపరమైన విధానాలను అనుసరించి విలువైన వస్తువులను అధికారికంగా తమిళనాడు అధికారులకు అప్పగించారు. దర్యాప్తు సంస్థలు స్వాధీనం చేసుకున్న జయలలిత ఆస్తులు ఇవే.. లిబంగారం-27 కిలోల 558 గ్రాముల ఆభరణాలు లివెండి-1116 కిలోలు లి1526 ఎకరాల భూమికి సంబంధించిన పత్రాలు కేసు వివరాలు ఇలా.. మాజీ ముఖ్యమంత్రి జయలలిత దీర్ఘకాలిక అనారోగ్యంతో 2016 డిసెంబర్ 5న మరణించారు. జయలలిత తొలిసారి ముఖ్యమంత్రిగా ఉన్న 1991-1996 కాలంలో ఆమెపై ఆదాయానికి మించి ఆస్తుల కేసు నమోదైందనే సంగతి తెలిసిందే. ఆమె ఆదాయానికి మించి సంపదను కూడబెట్టారని ఆరోపణలు వచ్చాయి. ఆమె అప్పట్లో దాదాపు రూ.67 కోట్ల విలువైన ఆస్తులను కూడబెట్టారని ఆరోపణలు వచ్చాయి. 2014 సెప్టెంబర్ 27న బెంగళూరులోని ప్రత్యేక కోర్టు జయలలితను దోషిగా నిర్ధారించి ఆమెకు నాలుగు సంవత్సరాల జైలు శిక్ష, రూ.100 కోట్ల జరిమానా విధించింది.

## జ్ఞానేష్ కుమార్!

ఎన్నికల కమిషనర్ పదవికి పోటీలో జ్ఞానేష్ కుమార్ ముందంజలో ఉన్నారు. అయితే సుఖ్బీర్ సింగ్ సంధు పేరు కూడా ఉంది. వారిద్దరూ ప్రస్తుతం ఎన్నికల కమిషనర్లుకగా పని చేస్తున్నారు. ఇద్దరూ 1988 బ్యాచ్ కు చెందిన రిటైర్డ్ ఐఏఎస్ లు. కానీ కేరళ కేడర్ కు చెందిన జ్ఞానేష్ కుమార్ సీనియర్ కావడం గమనార్హం. సీనియారిటీ ప్రకారం తదుపరి సీఈసీ జ్ఞానేష్ కుమార్ అవుతారని సమాచారం. **జ్ఞానేష్ కుమార్ ఎవరు? :** జ్ఞానేష్ కుమార్ కేరళ కేడర్ కు చెందిన 1988 బ్యాచ్ ఐఏఎస్ అధికారి. ప్రస్తుతం ఆయన ఎన్నికల కమిషనర్ పదవిలో పని చేస్తున్నారు. గత సంవత్సరం జనవరి 31, 2024న అమిత్ షా ఆధ్వర్యంలోని సహకార మంత్రిత్వ శాఖలో కార్యదర్శి పదవి నుంచి పదవీ విరమణ చేశారు. 2019 ఆగస్టులో ఆర్టికల్ 370 రద్దు సమయంలో అమిత్ షా నేతృత్వంలోని హెూంమం త్రిత్వ శాఖ కాశ్మీర్ డివిజన్ కు జాయింట్ సెక్రటరీగా ఆయన నియమి తులయ్యారు. ఈ సున్నితమైన సమ స్యను పరిష్కరించడంలో జ్ఞానేష్ కుమార్ కీలక పాత్ర పోషించారు. ఆయన హెూంమంత్రి అమిత్ షాతో కలిసి పని చేశారు. ఆయన పార్లమెం టరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో కార్యదర్శిగా కూడా పనిచేశారు. 2020లో జ్ఞానేష్ కుమార్ అదనపు కార్యదర్శిగా నియమితులయ్యారు. ఆయన హెూంమంత్రిత్వ శాఖలో ఒక ప్రత్యేక డెస్క్ ను నిర్వహించేవారు. అయోధ్య కేసులో సుప్రీం కోర్టు నిర్ణయానికి సంబంధించిన అన్ని విషయాలను ఈ డెస్క్ పరిశీలించింది. ఇందులో శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఏర్పాటు కూడా ఉంది.


### డాక్యుమెంట్స్ పోయినవి

1) వర్రే నాగమణి పేరున రిజిస్టర్ అయిన దస్తావేజు, అమలాపురం నడిపూడి గ్రామ పరిధి సర్వే నంబర్ 100-2 సి -1 కి చెందిన దస్తావేజు నంబర్ 414-1-6817/2016, తేదీ 11-11-2016 మరియు దాని లింక్ డాక్యుమెంట్ అమలాపురం సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో చేరిన ఒకటవ పుస్తకం 1812,వాల్యూం 380 ల 382 పుటలలో దస్తావేజు నెంబర్ 4091 /1986

2) వర్రే నాగమణి పేరున రిజిస్టర్ అయిన దస్తావేజు అమలాపురం మండలం నడిపూడి గ్రామ పరిది సర్వే నంబర్ 100-2 సి కి చెందిన దస్తావేజు నెంబర్ 414-1-4920/2016, తేదీ 16-08-2016 మరియు దాని లింక్ డాక్యుమెంట్ అమలాపురం సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో చేరిన ఒకటవ పుస్తకం 2046 వాల్యూం 294 ల 297 పుటలలో దస్తావేజు నెంబర్ 6822/1992 పై డాక్యుమెంట్లు మేము ఇల్లు మారే క్రమంలో అమలాపురం టౌన్ పరిదిలో కనపడకుండా పోయినవి పై డాక్యుమెంట్స్ దొరికిన యడల ఈ ఈ క్రింది అడ్రస్ కి వసపరచగలరు అందించిన వారికి తగిన బహుమతి ఇవ్వబడును

**మా అడ్రస్ :** వర్రే నాగమణి, భర్త (లేట్) వేంకటేశ్వర రావు, డోర్ నెంబర్ 9-2-164, కల్వకొలను వీది అమలాపురం

### మొదటి ప్రాధాన్యత ఓటు

## పేరాబత్తులకు వేయండి

### జనసేనపార్టీ మండల అధ్యక్షులు అడ్డాల శ్రీను

### ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో కూటమి నాయకులు



**కోరుకొండ, విశ్వంవాయిస్ న్యూస్ :** ఈనెల 27వ తేదీన జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జనసేనపార్టీ మండల అధ్యక్షులు అడ్డాల శ్రీను తెలిపారు. శుక్రవారం అడ్డాల శ్రీను ఆధ్వర్యంలో శ్రీరంగపట్నం, రాఘవాపురం తదితర గ్రామాల్లో ఎన్డీఏ నాయకులు తదితరులు రాఘవాపురం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నతపాఠశాలను సందర్శించి, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల పేరాబత్తులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఉపాధ్యాయ సిబ్బందిని అభ్యర్థించారు. అదేవిధంగా శ్రీరంగపట్నం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నతపాఠశాలను సందర్శించి, కొద్దిసేపు ఉపాధ్యాయ సిబ్బందితో ముచ్చటించారు. ఉపాధ్యాయ సిబ్బంది సమస్యలు అడిగి తెలుసుకుని, శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానన్నారు. కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ను గెలిపించుకున్నట్లయితే తమ సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు ముంద్రు గాంధీ, మద్దాల పెద్దమ్మజీ రమణ,నాంబతుల జయశ్రీ, జనసేన సైనికులు, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 19న పెన్షన్, జిపిఎఫ్ అదాలత్

### రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాలలో అదాలత్ ప్రారంభం : జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి



రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్: ఫిబ్రవరి 19వ తేదీ బుధవారం తూర్పు గోదావరి జిల్లా కు పెన్షన్ కేసులు, జీపీఎఫ్ కేసులను సమీక్షించడానికి పెన్షన్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలియ చేశారు.ఆంధ్రప్రదేశ్ అకౌంటెంట్ జనరల్ విభాగం ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాలలో ఉదయం 10గంటలకు తూర్పు గోదావరి జిల్లా పరిధి లోని పెన్షన్, జీపీఎఫ్ అదాలత్ జరుగుతుందన్నారు. జిల్లా అధికారులు, డ్రాయింగ్ అండ్ పంపిణీ అధికారులు వారి కార్యాలయాల్లో, శాఖల పరిధిలో పెండింగ్ లో ఉన్న పెన్షన్ కేసులు, అనుబంధ సమస్యల వివరాలతో హాజరుకావాలన్నారు. పెండింగ్‌లో ఉన్న పెన్షన్స్ మరియు జిపిఎఫ్ కేసులను సమీక్షించి పరిష్కరించే లక్ష్యంతో ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ (ఏఅండ్ఇ), అధ్యక్షత వహిస్తారని కలెక్టర్ పి. ప్రశాంతి ఆ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా ట్రెజరీ అధికారి ఎన్ సత్యనారాయణ నోడల్ అధికారిగా వ్యవహారిస్తారని తెలిపారు.

### పేరాబత్తుల రాజశేఖర్‌కు భారీ మెజారిటీ వచ్చేలా

## కృషి చేయాలి

### కొత్తపేట ఎమ్మెల్యే సత్యానందరావు



**కొత్తపేట ఆత్రేయపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆత్రేయపురం మండల తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే సత్యానందరావు తెలుగుదేశం పార్టీ నాయకుల, కార్యకర్తల సమష్టి కృషితో ఉమ్మడి గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ను గెలిపించాలని కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు అన్నారు. ఆత్రేయపురం గ్రామంలో జరిగిన మండల తెలుగుదేశం పార్టీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ కొత్తపేట నియోజకవర్గంలో ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు భారీ మెజారిటీ వచ్చేలా కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.మండలంలో ఉన్న ప్రతి ఒక్క ఓటరు వద్దకు వెళ్లి వారి ఓటును ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు మొదటి ప్రాధాన్యతగా వేసేలా చూడాలని ఎమ్మెల్యే సత్యానందరావు కోరారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానాలు పాల్గొన్నారు.

### అమరవీరుల త్యాగాన్ని

## ప్రతి విద్యార్థి గుర్తించాలి



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వంవాయిస్ న్యూస్ :** అమరవీరుల త్యాగన్ని ప్రతి విద్యార్థి గుర్తించాలని స్థానిక రాజమహేంద్రవరం రూరల్ హుకుంపేట సరస్వతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల చైర్మన్ పసుమర్తి ముకుంద ప్రియాచౌదరి అన్నారు. గురువారం ఉదయం పాఠశాలలో 2019 ఫిబ్రవరి 14న తీవ్రవాదుల దాడిలో నింగికెగసిన అమర వీరులను స్మరించుకుంటూ వారి కుటుంబాలకు విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం నల్లని దుస్తులు ధరించి సంతాపం తెలిపారు. కార్యక్రమంలో చైర్మన్ వాసురెడ్డి,డైరెక్టర్ పి. ఆర్. కె. చౌదరి,ఏ వో మౌలాలి, ఎ. ఎమ్. బాబ్జి, ప్రిన్సిపాల్ కె. కనకదుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తపాలా ఉద్యోగుల నిరసన

### వేతన కమిటీని వెంటనే నియమించాలి



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ :** గ్రామీణ తపాలా ఉద్యోగులకు వేతన కమిటీ వెంటనే నియమించాలని మండపేట తపాలా ఉద్యోగులు శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. పోస్టల్ శాఖ ప్రైవేటీకరణను ఆపాలని, డెలివరీ కోసం ఇండిపెండెంట్ డెలివరీ సెంటర్ ఏర్పాటును తక్షణమే రద్దు చేయాలని కోరుతూ అఖిలభారత తపాలా ఉద్యోగ సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు శుక్రవారం సాయంత్రం స్థానిక ప్రధాన తపాలా కార్యాలయం ఎదుట ఉద్యోగులంతా నిరసన వ్యక్తం చేశారు. తపాలా శాఖను సేవింగ్స్ బ్యాంక్, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్, ఇండిపెండెంట్ డెలివరీ సెంటర్ గా విభజించడానికి వ్యతిరేకిస్తూ ఉద్యోగులంతా నినాదాలతో తమ నిరసనను తెలిపారు. ఈనెల 18 నుండి 23 వరకు ఉద్యోగులంతా నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరుకావాలని, 25న విజయవాడలో జరగబోయే రాష్ట్ర స్థాయి ధర్నాని విజయవంతం చేయాలని సంఘ నాయకులు కొండపల్లి సూర్యనారాయణ కే ఈశ్వరరావు, ఎండిఎం షరీఫ్ లు కోరారు. ఈ కార్యక్రమంలో తపాలా ఉద్యోగులు జి వెంకట్రావు, ప్రవీణ్ ప్రియదర్శన్, ఎం మధుసూదన్ రావు, ఎస్ దుర్గాదేవి కె అనూష, ఎం అనూష, కంబాల పవన్ సాయి, వీరభట్ల శ్రీనివాసరావు, రిటైర్డ్ పోస్ట్ మాస్టర్ టి పుల్లేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి కార్యకర్త సైనికుడిగా

## పార్టీ బాధ్యతలు నిర్వహించాలి





**ధవళేశ్వరం, విశ్వంవాయిస్ న్యూస్ :** బీజేపీ మండల కమిటీని ప్రకటించిన రాజమండ్రి రూరల్ బిజెపి 3వ మండలం అధ్యక్షులు షేక్ సాజిద్ ఆధ్వర్యంలో మండల కమిటీ స్థానిక ధవళేశ్వం గ్రామంలోని సత్తి రాజు ఫంక్షన్ హాల్ లోని సమావేశంలో ప్రకటించడం జరిగింది.ఈ కమిటీ లో మండల కమిటీ మండల ఉపాధ్యక్షులుగా వర్దినిడి సూర్య నాగేశ్వరరావు,ఆకుల శ్రీనివాస్ రావు,హరిదాసు శ్రీలక్ష్మీ, అంబాల నాగ రాజు,గుతుల జయలక్ష్మి మండల ప్రధాన కార్యదర్శి, వంకాదర కుబేరరావు, రపేటి గణపతి, కోశాధికారి గండేపల్లి వెంకటలక్ష్మి ,కార్యదర్శులు తలటం సూర్య ప్రకాష్ రావు, భవాని, నాగేశ్వర రావు, వేమగిరి గానీ రాజు,కె జగన్నాథరావు, కార్య వర్గ సభ్యులు గా ఒంటెద్దు రత్న కుమారి, నవనీత్ కుమారి, వేమూరి శ్రీనివాస్, దుర్గ మహేష్, ఇర్రాంకి ప్రసాద్, పుతి విజయ లక్ష్మి, పాకా శ్రీ లక్ష్మి లను ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అసెంబ్లీ కన్వీనర్ ఆకుల శ్రీధర్,జిల్లా ప్రధాన కార్యదర్శి పన్నాల వెంకట లక్ష్మీ సంతోషి,గుర్రాల వెంకట రావు, సీనియర్ నాయకులు ఒంటెద్దు స్వామి,బివి, రామారావు జి కొండలరావు, పాల్గొని బాధ్యతలు తీసుకున్న వారికి దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ విధివిధానాలకు అనుగుణంగా అందరూ క్రమశిక్షణతో మెలగాలని పిలుపునిచ్చారు. అసెంబ్లీ కన్వీనర్ ఆకుల శ్రీధర్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి కార్యకర్త ఒక సైనికుడిగా బాధ్యతలు నిర్వహించాలని కోరారు,కో కన్వీనర్ యానాపు ఏసు బాధ్యత తీసుకున్న వారికి శుభాభినందనలు తెలియజేశారు.

### మన్యంలో ఆగని

## మందు దందా..









**చింతూరు డివిజన్ లో 8 మద్యం షాపులు - 300 బెల్ట్ షాపులు**
**ఎమ్మార్పీ ధరల కంటే అధిక ధరలకు మద్యం విక్రయం**
**ప్రభుత్వ మద్యం నిబంధనలకు పాతర... పల్లె పల్లెకు మద్యం దుకాణాల ఏర్పాటు**
**ఇది చింతూరు ఏజెన్సీలో మద్యం దందా తీరు...**

**చింతూరు డివిజన్, విశ్వంవాయిస్ న్యూస్ :** చింతూరు ఏజెన్సీలో మద్యం దందాకు అడ్డు అదుపు లేకుండా పోయింది. నాలుగు మండలాల్లో 8 మద్యం లైసెన్స్ షాపులు ఉంటే వాటి పరిధిలో 300 పైనే బెల్ట్ షాపులు నడుపుతున్నారు. గతంలో బెల్ట్ షాపులకు మద్య అన్ని అట్టపెట్టెల్లో కేసుల్లో సరఫరా చేసేవారు. ప్రస్తుతం మద్యం బాటిలపై క్యూఆర్ కోడ్లు సీల్డ్ ఉండటంతో వాటిని తొలగించి అట్టపెట్టెల స్థానంలో బస్తాలు,చేతి సంచులు,బ్యాక్ పాకెట్ బాగుల్లో బెల్ట్ షాపులకు మద్యాన్ని తరలించడం గమనార్హం. అంటే ప్రభుత్వ మద్యం నిబంధనలకు పాతర వేసి ఇష్టారాజ్యంగా మద్యం వ్యాపారాన్ని నిర్వహిస్తున్నారు. దాంతో ఏజెన్సీలో ఏ గ్రామంలో చూసినా బెల్ట్ షాపుల దందా కొనసాగుతుంది. ఎక్కడ శుభకార్యం జరిగిన అక్కడ ఉన్న బెల్టు షాపుల దాందా రోజుకు లక్ష రూపాయలు. ఇవన్నీ ఎక్సైజ్ శాఖకు తెలియదా? అంటే మొత్తం వారి కన్ను సన్నల్లోనే నడవడం గమనార్హం. నిబంధనలకు విరుద్ధంగా మద్యం షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పడమే తప్ప ఎక్కడ ఎక్సైజ్ శాఖ తమ ప్రతాపం చూపించిన దాఖలాలు లేవు. కంటి తూడుపుగా,తూతూ మంత్రంగా, టార్గెట్ల కోసం కేసులు పెట్టడం తప్ప ఎక్కడ నిబంధనల ప్రకారం ఫైన్ వేసింది లేదు, షాపులు సీజ్ చేసింది లేదు. సిబ్బంది కొరత అనే ఒక్క సాకు మాత్రమే భూతద్దంలో చూపిస్తున్నారు. వ్యాపారులంతా సిండికేట్లుగా ఏర్పడి మద్యం దందా కొనసాగిస్తున్నారు. ఎటపాక మండలంలోని 2 షాపులు కూనవరం మండలంలోని ఒక షాపు ఒక సిండికేట్ క్రిందకు రాగా, చింతూరు మండలంలో మూడు షాపులు సిండికేట్ ఏర్పాటుకు చేస్తున్న ప్రయత్నాలు ఒక కొలిక్కి రావడంలేదని తెలిసింది. నాలుగు మండలాలు నాలుగు రాష్ట్రాల సరిహద్దులు. ఎక్కడ ఏ చిన్న గ్రామంలో చూసిన బెల్ట్ షాపు లేని గ్రామం లేదు. పత్రికల్లో వార్తలు వచ్చినా,టీవీలో కథనాలు వచ్చినా,తమకు వచ్చిన నష్టం ఏమీ లేదని,ప్రచారం చేయటం తప్ప చేసేది ఏమిలేదని ఆబ్కారీ అధికారుల తీరు అండి అలాగే అందరినీ కొనేశాం అని కొందరు వ్యాపారులు ఇటీవల బహిరంగ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఇప్పటికే ఏటపాక మండలంలో రెండు షాపులు కూనవరం మండలంలో 1షాపు నుండి సరఫరా అవుతున్న మద్యం ఎమ్మార్పీ ధర కంటే అదనంగా విక్రయిస్తున్నారు. అధిక శాతం అమ్ముడుపోయే మద్యం బ్రాండ్లను పూర్తిస్థాయిలో బెల్ట్ షాపులకు తరలించి, తక్కువ అమ్ముడుపోయే బ్రాండ్లను మాత్రమే షాపుల్లో పెట్టి అమ్మటం ద్వారా ఆదాయాన్ని పెంచుకోవాలి, అనే కొత్త వ్యాపారానికి శ్రీకారం చూడుతున్నారు మద్యం వ్యాపారులు. మద్యం వ్యాపారం మీద వచ్చే ఆదాయాన్ని పెంచుకొని వచ్చే లాభాలను తలా పాపం,తిలా పిరికీడు అనేలా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. నాలుగు మండలాల్లో ఎనిమిది షాపులు ఉంటే ఒక్కొక్క షాపు యొక్క లైసెన్స్ ఫీజు రోజుకు రూ :15278 రూపాయలు. బెల్టు షాపు లేకుండా కేవలం కౌంటర్ మీద మాత్రమే ఆధారపడి లైసెన్స్ ఫీజు కట్టడం షాపుల యజమానులకు తలకు మించిన భారంగా మారింది. కొన్ని షాపుల్లో రోజువారి అమ్మకాలు లక్ష ఇరవై వేలు దాటే పరిస్థితి లేదు. ప్రస్తుతానికి బెల్ట్ షాపులు, లైసెన్స్ షాపులు అమ్మకాల ద్వారా రోజుకు రెండు నుంచి మూడు లక్షల అమ్మకాలు జరిపితే ప్రభుత్వం ఇచ్చే కమిషన్ రూ: పది రూపాయలు మాత్రమే ఉండటంతో నిర్వహణ అనేది సాఫీగా సాగే పరిస్థితి.బెల్ట్ షాపులు లేకుండా లైసెన్స్ ఫీజులు కట్టడం అనేది ప్రశ్నార్థకమే . కొన్ని షాపులో ప్రభుత్వానికి చెల్లించే ఫీజుకు కూడా కటకట అయ్యే పరిస్థితి ఉందని, కాబట్టి బెల్ట్ షాపుల ద్వారా వ్యాపారాన్ని పెంచుకోవడం ఒక్కటే మార్గం అని మద్యం వ్యాపారులు వాపోతున్నారు. స్థానిక షాపుల ద్వారా బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేయకుంటే 4 మండలాలు ఒరిస్సా, ఛత్తీస్గడ్, తెలంగాణ సరిహద్దులను ఆనుకొని ఉండటంతో ఆ ఆ రాష్ట్రాల సమీపంలోని గ్రామాల్లో ఆయా రాష్ట్రాల మద్యాన్ని బెల్ట్ షాపుల ద్వారా అమ్మకాలు జరుపుతున్నారు. దీనివల్ల లైసెన్స్ షాపులో నిర్వాహకులకు నష్టం వాటిళ్ళటం తో పాటు ఏపీ ప్రభుత్వానికి వచ్చే ఆదాయానికి గండి పడే ప్రమాదం ఉంది. దీనిని దృష్టిలో పెట్టుకొని ఎక్సైజ్ శాఖ అధికారులు కూడా చూసి చూడనట్టు వ్యవహరిస్తు న్నారు. బెల్ట్ షాపుల దందా అనేది పూర్తిస్థాయిలో కొనసాగుతుంది. మద్యం అమ్మకాలను పెంచుకోవడం, టర్నోవర్ పెంచుకోవడం, లైసెన్స్ ఫీజులు చెల్లించటానికి కటకట పరిస్థితి లేకుండా బయటపడటం మద్యం వ్యాపారుల ముందున్న లక్ష్యం. టార్గెట్ ను పూర్తి చేయడం ప్రభుత్వంకు మద్యం మీద వచ్చే ఆదాయాన్ని పెంచేలా చేయడం వంటి లక్ష్యాలకు సంబంధిత శాఖ అధికారుల ముందు ఉన్న లక్ష్యం. దాంతో మద్యం వ్యాపారు ఏ అడ్డదారి తొక్కిన, బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేస్తున్నా,పండగలు, పబ్బాలు, జాతరలు, శుభకార్యాలు,వంటి ప్రాంతాల్లో మద్యం ఏరులై పారిన ఎక్సైజ్ శాఖ చూసి చూడనట్టు వ్యవహరిస్తుంది. బెల్టు షాపులు నిర్వహించకుంటే, మద్యం వ్యాపారులది గడ్డు పరిస్థితి. టార్గెట్లు పూర్తి చేయడానికి లక్ష్యంగా ఎక్సైజ్ శాఖ మిన్నకుంటుంది. వాస్తవాలు వేరు, బాహ్య ప్రపంచానికి తెలిసేది వేరు, అన్నట్టు ఉంది చింతూరు ఏజెన్సీ లో మద్యం వ్యాపారం పరిస్థితి. ఎమ్మార్పీ ధరల కంటే అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పటమే తప్ప, ఇప్పటివరకు ఏ క్కడ కఠిన చర్యలు ఎక్సైజ్ శాఖ తీసుకున్న పాపాన పోలేదు. ఎటపాక, కూనవరం మండలాల్లో ఎమ్మార్పీ ధరల కంటే మద్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ఇది చింతూరు ఏజెన్సీలో జరుగుతున్న మద్యం వ్యాపారం యదార్ధ పరిస్థితి. ఇటువంటి పరిస్థితుల్లో మద్యం షాపులకు ఫైను లువేయడం,లైసెన్స్ రద్దు చేయడం వంటి చర్యలకు ఎక్సైజ్ పూనుకోవడం అనేది అసాధ్యం. ఎక్సైజ్ అధికారులు కఠిన చర్యలు నిజంగా తీసుకుంటే ప్రభుత్వ ఆదాయానికి గండి పడే ప్రమాదం ఉంది. దాంతో సిబ్బంది కొరత సాకు చూపిస్తూ జరుగుతున్న పరిణామాలును చూసి చూడనట్టు ఎక్సైజ్ శాఖ అధికారులు కాలం వెళ్లదీస్తున్నారు . ఈ నెలలో మహా శివరాత్రి ఉండటంతో నాలుగు మండలాల్లో అనేక చోట్ల భారీ ఎత్తున జాతరలు జరిగే అవకాశం ఉంది. దాంతో మద్యం వ్యాపారులు జాతరాలను క్యాష్ చేసుకోవడానికి, బెల్టు షాపుల నిర్వాహకుల ద్వారా మద్యాన్ని విక్రయించడానికి వ్యూహరచన చేస్తున్నారు. మన్యంలోని ప్రతి మారుమూల పల్లెలో బెల్టు షాపుల ద్వారా మధ్యాన్ని అందుబాటులో ఉంచగలిగితే మద్యం వ్యాపారం మూడు పూలు ఆరు కాయలుగా కొనసాగనుంది. బెల్ట్ షాపుల ద్వారా భారీ ఎత్తుగా మద్యాన్ని విక్రయించడం, ఎమ్మార్పీ ధరల కంటే అధిక ధరలకు మధ్యాన్ని విక్రయించడం, ఆదాయాన్ని పెంచుకొని, లైసెన్స్ ఫీజులు చెల్లించడానికి ఇబ్బందులు లేకుండా బయటపడటంతో పాటు, లాభాలు గడించాలన్న ఆశయంతో మద్యం వ్యాపారులు తమ తమ స్థాయిలో సన్నాహాలు చేసుకుంటున్నారు. సంబంధిత అధికారులకు కూడా వారిపై పెద్దగా దృష్టి సారించకుండా వ్యాపారాన్ని సజావుగా కొనసాగించుకునేలా పరిస్థితులను చక్కదిద్దుకోవాలని సలహాలు ఇచ్చి తమ పని తాము చేసుకుంటున్నారు ఎక్సైజ్ అధికారులు. ఇది మన్యంలో నడుస్తున్న మద్యం షాపుల దందా (వ్యాపారం) తీరు.





## బండారు శ్రీనివాస్‌తో ఎమ్మెల్యే గన్నవరం
# ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ తో పి గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ బేటి అయ్యారు. కొత్తపేటలోని బండారు శ్రీనివాస్ నివాసంలో కలుసుకున్నారు.మర్యాదపూర్వకంగా విచ్చేసి బండారు శ్రీనివాసులు కలిసినట్టు ఎమ్మెల్యే సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా సత్యనారాయణ సాలువాతో సత్కరించారు. అనంతరం పార్టీ కార్యక్రమాలపై ఇరువురు కొద్దిసేపు చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## జిల్లాలో దొంగతనాలు, రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం

**మండపేట, విశ్వం వాయిస్ న్యూస్:** గత మూడేళ్లతో పోల్చి చూస్తే ఈ ఏడాది 50శాతం మేర నేరాలు, రోడ్డు ప్రమాదాలు జిల్లాలో తగ్గ ముఖం పట్టాయని జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు తె లిపారు. జిల్లాలో గంజాయి విక్రయించే వారి కోసం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి వారిని గుర్తించి కౌన్సెలింగ్ ఇస్తామన్నారు. డిజిటల్ అ రెస్టు పేరిట వస్తున్న ఫేక్ ఫోన్‌కాల్స్‌కు ప్రజలు మోసపోకుండా పోలీసులు అవగాహన కల్పిస్తు న్నారన్నారు. సాధారణ తనిఖీల్లో భాగంగా మం డపేట రూరల్ సీఐ కార్యాలయాన్ని గురువారం ఆయన తనిఖీ చేశారు. స్టేషన్‌లో రికార్డుల ని ర్వహణ తీరు, కేసుల పెండింగ్ అంశాలను ఆ యన స్థానిక పోలీసు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో రామ చంద్రపురం డీఎస్పీ రఘువీర్, మండపేట రూరల్ సీఐ దొర్రాజు, ఎస్‌ఐలు బుజ్జిబాబు, సురే ష్‌బాబు, హరికోటిశాస్త్రి, రవికుమార్ ఉన్నారు.




విశ్వవాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY


## ఎమ్ఎల్‌సి అభ్యర్థి
# పేరాబత్తుల రాజశేఖరం

- గెలుపే లక్ష్యంగా కూటమి నాయకులు అడుగులు వేయాలి
- కూటమి పార్టీల అధినాయకులు ఆదేశం



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఉభయ గోదావరి జిల్లాల ఎన్‌డిఏ కూటమి ఎమ్ ఎల్‌సి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం గెలుపే లక్ష్యంగా కూటమి నాయకులు అడుగులు వేయాలని, రాజశేఖరంకి మొదటి ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి అమలాపురం నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్సీగా గెలిపించాలని అమలాపురం పట్టణం 1,3 వ వార్డుల్లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు పట్టభద్రులను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీల కులు రాష్ట్ర మార్క్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణ బాబు, అమలాపురం పట్టణం టిడిపి అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి, కౌన్సిలర్ బొర్రా అభిరెడ్డి చంటి, ఆశెట్టి ఆదిబాబు, జనసేన నాయకులు కల్వకొలను తాతాజీ, యెడిద శ్రీను, కుమార్, పిండి రాజా, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి నల్లా స్వామి, అమలాపురం రూరల్ మండల టిడిపి అధ్యక్షులు మల్లుల పోలయ్య , మాజీ జడ్ పి టి సి అధికారి జయ వెంకటలక్ష్మి, మక్కిరెడ్డి పూర్ణిమ, 3వ వార్డు టిడిపి అధ్యక్షు లు చవటపల్లి రఘు, పట్టణ టిడిపి ఉపాధ్యక్షులు దిన్నాబాబు, యూనిట్ ఇంచార్జ్ దేశినిడ్డి శ్రీను, 3వ వార్డు బూత్ కన్వీనర్ యాళ్ల గంగాధర రామారావు మాజీ కౌన్సిలర్ దేవరపల్లి శాంతి కుమార్, పట్టణ టిడిపి సెక్రటరీ యూనిట్ ఇంచార్జి నల్లా సుబ్బారావు, టిఎన్‌టీ యుసి అధ్యక్షులు వలవల శివరావు, బాషిర్, మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా దామోదరం సంజీవయ్య
# 104వ జయంతి వేడుకలు

**- జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి**



**అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్:** అపార అనుభవశాలి దామోదరం సంజీవయ్య ఆంధ్రప్రదేశ్ రెండవ ము ఖ్యమంత్రిగా, తొలి దళిత ముఖ్యమంత్రి పనిచేశారని జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాతి తెలిపారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు దామోదరం సంజీవయ్య 104వ జయంతి వేడు కలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంజీవ య్య ఆశయాలను స్ఫూర్తిగా ఆదర్శంగాగా తీసుకొని త్రికరణ శుద్ధిగా ఆచరించడమే ఆయనకు అర్పించే ఘనమైన నివాళి అన్నారు సంయుక్త మద్రాసు రాష్ట్రంలో ఆంధ్ర రాష్ట్రంలో కేంద్ర ప్రభు త్వంలో అనేక సార్లు ఆయన మంత్రి పదవులు నిర్వహించగా, రెండు సార్లు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షు లుగా పనిచేసిన ప్రత్యేకత ఆయనదన్నారు. 38 ఏళ్ల చిన్న వయసులోనే ముఖ్యమంత్రి అయిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. వివిధ శాఖల్లో మంత్రిగా పని చేసిన గొప్ప రాజకీయవేత్త, అపార అనుభ వశిలి. స్నేహశీలి, సౌమ్యుడు, సాహితీ వేత్త, ఆదర్శ ప్రాయుడు, చిరస్మరణీ యుడు దామోదరం సంజీవయ్య అన్నారు రామోదరం సంజీవయ్య పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వంలో తెలుగు భాష వాడుక అధికం చేయడం, భూసంస్కర ణల అమలు వంటి ఎన్నో నిర్మాణాత్మక కార్యక్రమాలు ఆయన హయాంలో చేపట్టారన్నారు. దళిత నిరుపేద కుటుంబంలో పుట్టినా పట్టుదలే పెట్టుబడిగా లా డిగ్రీని సాధించాడన్నారు. లా అప్రెంటీసు చేస్తున్న సమయంలో వివిధ రాజకీయ నాయకుల పరిచయ, సాంగత్య వలన రాజకీయాల లో ప్రవేశించాలనే ఆసక్తి కలిగినదన్నారు. సంజీవ య్య మంచివక్తని తెలుగు లోనూ, ఇంగ్లీషు లోనూ ధారాళంగా మాట్లాడేవార న్నారు టంగుటూరి ప్రకాశం వంతులు మంత్రి వర్గలో ఆరోగ్యశాఖా మంత్రిగా ఉండగానే పాఠ శాల ఉపాధ్యాయినిగా పనిచేస్తున్న కృష్ణ వేణిని సంజీవయ్య పెద్దలు కుదిర్చిన వివాహం చేసుకున్నాడన్నారు. సంజీవయ్య లేబర్ ప్రాబ్లమ్స్ అండ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ పుస్తకాన్ని రచించార న్నారు. 1967 లో ఎన్నికల ప్రచార సమయములో విజయవాడ నుండి హైదరాబాదుకు వస్తుండగా రోడ్డు ప్రమాదానికి గురి అయ్యారని. ఆ ప్రమాదం నుంచి పూర్తిగా ఎన్నటికి కోలుకో లేకపోయారని 1972 మే 7వ తేదీన ఢిల్లీలో గుండె పోటుతో మరణించారన్నారు. ఆయన స్మారకార్థం పాటి గడ్డ సమీపాన ఉద్యాన పార్కును అభివృద్ధి చేసి ఆయన పేరు మీదుగా సంజీవయ్య పార్కు అని పేరు పెట్టారన్నారన్నారు.. 2008 లో విశాఖపట్నంలో స్థాపితమైన ఆంధ్ర ప్రదేశ్ నేషనల్ లా యూనివర్సిటీకి ఆయన జ్ఞాపకార్థం 2012 లో దా మోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీగా నామకరణం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు పి శ్రీకర్, డి అఖిల, ఏవో విశ్వేశ్వరరావు, సెక్షన్ సూపరింటెండెంట్లు మురళీకృష్ణ రమణ కుమారి ఎల్డిఎం కేశవ వర్మ, జిల్లా సాంఘిక సంక్షేమశాఖ అధికారి పి జ్యోతిలక్ష్మి దేవి వికాస జిల్లా మేనేజర్ జి రమేష్ కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### అమలాపురం పార్లమెంట్ జనసేన యంఎల్‌సీ ఎన్నికల సమన్వయకర్తగా కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** అమలాపురం పార్లమెంట్ జనసేన యం ఎల్ సీ ఎన్నికల సమన్వయకర్తగా జనసేన కొత్త పేట నియోజకవర్గ ఇన్చార్జ్ బండారు శ్రీని వాస్‌ని నియమించిన అధినేత పవన్ కళ్యాణ్ అభినందనలు తెలియపరిచిన కొత్తపేట నియోజకవర్గ జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు.

## ఐఐటి జేఈఈ మెయిన్స్‌లో
# కేకేఆర్ గౌతమ్ విద్యార్థుల ప్రతిభ

**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** దేశవ్యాప్తంగా నిర్వహించిన ఐఐటి జేఈఈ మెయిన్స్ సెషన్ -1 లో సర్పవరం బ్రాంచ్ డాక్టర్ కేకేఆర్ గౌతమ్ విద్యార్థులు 5 మందికి పైగా 95 % పర్సంటేజ్ సాధించారు. కేకేఆర్ గౌతమ్ పూర్వ విద్యార్థి రామ్ చరణ్ 98.46 % పర్సంటేజ్ సాధించగా, విద్యార్థిని లక్ష్మీ ప్రియ 96.99 % పర్సంటేజ్ సాధించారని కేకెఆర్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ కే. కోటేశ్వరరావు తెలిపారు. ఇంతటి ఘన విజయానికి కారణం కేకేఆర్ విద్యాసంస్థల్లో నిర్వహించబడే ఫ్యాక్ట్ ప్రోగ్రాం కారణమని, దాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేసే ఏం పీ సీ ( %వీజ%) స్టాఫ్ కు ఆ ఘనత దక్కుతుందని ఆయన చెప్పారు. ఈ ఘనత సాధించిన విద్యార్థులను ప్రోత్సహించిన వారి తల్లిదండ్రులను , సిబ్బందిని డైరెక్టర్ అవినాష్,రాజమండ్రి జోన్ డీన్ శ్రీ కిషోర్, ప్రిన్సిపల్ దాదాజీ ఫ్యాకల్టీ ప్రిన్సిపల్ పిఎన్ఆర్ ఇతర సిబ్బంది అభినందించారు.



## ఆత్రేయపురం మండల విస్తృత స్థాయి
# సమావేశంలో పాల్గొన్న యువ నాయకులు సంజీవ్







**కొత్తపేట, ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్:** ఆత్రేయ పురం ముదునూరి వెంకటరాజు ఇంటి వద్ద జరిగిన ఆత్రేయ పురం మండల తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో మన యువ నాయకులు బండారు సంజీవ్ కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావుతో యువ నాయకులు బండారు సంజీవ్ కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎన్డీయే ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌ను గెలిపించుకోవడం కోసం పట్టభద్రుల ఓట్లను పొంద డం కోసం విశిష్ట కృషి చేయాలని ఆయన సూచించారు.

# ఒత్తిడికి లోనవ్వద్దు...

**ఎంపిడిఓ కృష్ణమోహన్**



**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లవరం ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సచివాలయం సిబ్బందికి ప్రస్తుతం నిర్వహిస్తున్న పలు సర్వేలు, సొసైటీ సభ్యుల ఈ కే వైసి పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మాట్లాడుతూ సచివాలయం ఉద్యోగులు విధి నిర్వహణలో ఒత్తిడికి లోను కాకుండా శారీరక, మానసిక, ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని పూర్తి సహకారం ఉంటుందని, సాంకేతిక సమస్యలు కార్యాలయం దృష్టికి తీసుకు రావాలన్నారు. ఏం ఎస్ ఏం ఈ , మిస్సింగ్ సిటిజన్, హౌస్ హెూల్డ్ ఇమేజ్, ఔట్ ఆఫ్ ఏ పి వంటి వాటిలో లక్ష్యాలు మేరకు ప్రణాళిక బద్ధంగా వ్యవహరించి పూర్తి చేయాల న్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ర్యాలీ ఫర్ ఆక్సిజన్ పేరుతో
# ప్రపంచవ్యాప్తంగా సైకిల్ యాత్ర

**ముత్తు సెల్వన్ అభినందించిన ఎమ్మెల్యే సత్యానందరావు**




**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** పర్యావరణాన్ని రక్షించేందుకు పచ్చదనాన్ని కాపాడటం కోసం ర్యాలీ ఫర్ ఆక్సిజన్ పేరుతో ప్రపంచ వ్యాప్తంగా సైకిల్ యాత్ర చేస్తున్న తమిళనాడుకు చెందిన ముత్తు సెల్వన్ ను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అభినందించారు.ప్రతీ గ్రామంలో మొక్కలు నాటాలని అవగాహన కల్పిస్తూ ఈ యాత్రలో భాగంగా ఆత్రేయపురం చేరుకున్న సెల్వన్‌ను దుశ్శాలువాతో సత్కరించిన ఎమ్మెల్యే సత్యానందరావు సెల్వన్‌కు ఆర్థిక సహాయాన్ని అందించారు.

## బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాలపై వివరణ



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి అర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడి వరం మండలం జిల్లా కోర్టు ఆదేశాల మేరకు గాడిలంక, పాత ఇంజరం, గెద్దనా నాపల్లి గ్రామాల్లో దివ్యాంగుల వివరాలు, బాల్య వివాహాలు సర్వే గురించి ముమ్మడివరం మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో ప్యానల్ లాయర్ ప్యారా లీగల్ వాలంటరీ, అంగన్వాడి వర్కర్స్, మహిళా శిశు సంక్షేమ శాఖ, ఏఎన్‌ఎం, ఆశా వర్కర్లు, వైద్య అధికారులతో 12 మంది సభ్యులతో కూడిన ఒక టీమును ఏర్పాటు చేసి ఈ టీం సభ్యులు శుక్రవారం ఆ గ్రామాల్లో ఇంటింటికి తిరిగి దివ్యాంగులు వివరాలు బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు గురించి ఈ సర్వేలో దివ్యాంగుల యోగక్షేమాలు, వైద్యం, ప్రభుత్వ పథకాలు అందుతుందయా లేదా అని బాల్య వివాహాలు జరిగితే వాటి వల్ల కలిగే నష్టాలను గురించి ఇంటింటికి తిరిగి తెలియజేశారు.

## దామోదరం సంజీవయ్య 104వ జయంతి సందర్భంగా
# కాంగ్రెస్ పార్టీ నేతలు ఘన నివాళి



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రి, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, బహుముఖ ప్రజ్ఞా శాలి, దామోదరం సంజీవయ్య 104 వ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన నివాళులర్పించారు. అనేక సంక్షేమ పథకాలకు నాంది పలికి, భూమి లేని నిరుపేదలకు 6 లక్షల ఎకరాల బంజరు భూములు పంపిణీ చేసి, వృద్ధాప్య పెన్షన్లు, బాలికలకు సాంకేతిక విద్య అందించే దిశగా కీలక సంస్కరణలు తెచ్చిన చిరస్మరణీయుడు మన సంజీవయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎఐసిసి నెంబ ర్ యార్లగడ్డ రవీంద్ర, నియోజకవర్గ కోఆర్డినేటర్ అయితా బత్తుల సుభాషిణి, పట్టణ అధ్యక్షులు వంటెద్దు బాబి, మహబూబ్ షకిల, జోగి అర్జున్‌రావు, పేరి శర్మ, ఏలేశ్వరపు రాధాకృష్ణ, మొల్లేటి వెంక టేశ్వరరావు, వస్కా బాబు, పులుసుగంటి ప్రకాష్, ఈతకోట సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

### పుల్వామా దాడి ఘటనలో మృతి చెందిన జవానులను గుర్తు చేసుకుంటూ
## వారికి నివాళులు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే సత్యానందరావు




**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** 2019 ఫిబ్రవరి 14న జమ్ము శ్రీనగర్ సైనికులను తీసుకు వెళ్తున్న వాహనాల కాన్వాయ్ మీద కారుతో ఆత్మాహుతి బాంబు దాడి ఘటనలో మృతి చెందిన వీర జవానులకు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సంతాపం ప్రకటించారు. కొత్తపేట బండారు బులిసత్యం చంద్రావతి కాపు కళ్యాణ మండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు రెడ్డి అనంతకుమారి,బండారు సంజీవ్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సత్యా నందరావు మాట్లాడుతూ దాడిలో ప్రాణాలు కోల్పోయిన జవానులను గుర్తు చేసుకుంటూ వారికి నివాళులు అర్పిస్తున్నామని తెలిపారు. సైనికులు లేనిదే దేశ సరిహద్దులో రక్షణ లేదని సైనికుల త్యాగాలను సత్యానందరావు కొనియా డారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## సి.ఐ గణేష్‌కు రథం వీధి రాయల్స్ సత్కారం

**ధవళేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** సి.ఐ గణేష్ పుట్టినరోజు సందర్భంగా ఆయన రథం వీధి రాయల్ సర్కిల్ ఘనంగా వేడుకలు జరిపా రు. ఈ సందర్భంగా సిఐ గణేష్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ రథం వీధి రాయల్స్ తరపున పన్నాల లక్ష్మీ సంతోషి,ఎడ్ల వెంకటేష్ గణేష్ శాలువాతో సత్కరించారు తదనంతరం రథం వీధి రాయల్స్ కేకు కటింగ్ చేయించి చిత్రపటాన్ని అందజేశారు. గణేష్ మాట్లాడుతూ తన పుట్టినరోజు ను ఇంత ఘనంగా జరిపిన రథం వీధి రాయల్స్ బృందానికి ధన్యవాదాలు తెలిపారు. అంతేకాకుండా, మీరందరూ నాకు సపోర్ట్ గా ఉండటం వల్ల నేను మంచి కార్యక్రమం చేయగలుగు తున్నాను అని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కురిల్లా రామలక్ష్మి,రథం వీధి రాయల్స్ కొండేపూడి శ్రీను,పన్నాల మణి సందీప్, ఏలూరి నాగేంద్ర, శ్రీకాంత్,రాజశేఖర్, రాంకీ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## భూ రీ సర్వేను వేగవంతం చేయాలి: జేసీ

**నరసాపురం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** గ్రామాల్లో భూ రీ సర్వే ప్రక్రియను వేగవంతంగా చేయా లని జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డి ఆదేశించారు. మల్లవరం గ్రామంలో జరుగుతున్న రీ సర్వే తీరు ను పరిశీలించారు. రికార్డులు తనిఖీ చేశారు. గ్రామం లో చేపట్టే రీ సర్వేకు ముందుగా రైతులకు సమాచారం అందించాలన్నారు. వారి సమక్షంలో పారదర్శకంగా సర్వే చేపట్టాలన్నారు. సమాచారాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. సర్వేలో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్య లు తీసుకుంటా మన్నారు. ఈసందర్భంగా గ్రామానికి చెందిన పి.చిట్టిబాబు లిఖితపూడిలో ఉన్న భూమిని సక్ర మంగా రీ సర్వే చేయలేదని జెసీ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై మళ్లీ రీ సర్వే చేసి రైతులు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించా లన్నారు.





## ఉపాధి కూలీల వేతన బకాయిలపై నిలదీసిన రాంకుమార్

### - త్వరలో ఇచ్చేస్తాన్న ఉపాధి పీఓ, ఏపీఓలు - నెమ్మదించిన ఎం.జె.పురం ఉపాధి కూలీలు



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** పని చేసిన వారం, పక్షం దినాల్లో ఠంచనుగా విడుదల కావలసిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీల వేతన బకాయిలు నెలల తరబడి విడుదల కాకపోవడంతో చివరకు రాజకీయ పార్టీ నేతలతో ప్రభుత్వ అధికారులను అడిగించే పరిస్థితి వచ్చిందంటే ఆ పథకం క్షేత్ర స్థాయి సిబ్బంది పని తీరు, పథకం అంతర్జాల సేవల్లో తలెత్తే సాంకేతిక సమస్యలు ఏ స్థాయిలో ఉన్నాయో చెప్పకనే అర్ధం ఔతుంది. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం మాంసంపల్లి జగన్నాథపురం ఉపాధి కూలీల బకాయిల విడుదల కోసం కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ మాజీ అధ్యక్షుడు, ఎస్ఎంఐసిల్ (గవర్నమెంట్ మింట్ డైరెక్టర్) చిలుకూరి రామ్ కుమార్ నేరుగా మండల ప్రజా పరిషత్తు కార్యాలయానికి వచ్చి ఎంపీడీవో, ఉపాధి హామీ పథకం అధికారి ఎస్.ఎస్.శర్మ, ఉపాధిహామీ పథకం ఏపిఓ. ఎన్.వి.వి.ఎస్. శ్రీనివాసరావు, గౌరంపేట ఫీల్డ్ అసిస్టెంటు నానీలను శుక్రవారం మధ్యాహ్నం కలిసి ఆరా తీసారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ఇటీవల గిరిజన గ్రామాల్లో రామ్ కుమార్ విస్తృతంగా పర్యటించారు. అందులో భాగంగానే ఉప ప్రణాళిక ప్రాంతం గౌరంపేట పంచాయతీ పరిధిలోని మాంసంపల్లి, జగన్నాథపురం గిరిజన గ్రామాల్లోని కొన్ని ప్రజా సమస్యలను రామ్ కుమార్ కు ప్రజలు విన్నవించు కున్నారు. ఈ గ్రామంలోని కూలీలకు గత ఏడాది సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ నెలల్లో ఒక్కో నెలలో కొందరికి రెండు, మూడు, నాలుగు వారాల పాటు వేతన బకాయిలను ఇప్పటికీ వాస్తవానికి చెల్లించలేదని, కానీ దానికి విరుద్ధంగా చెల్లించేసామని ఫీల్డ్ అసిస్టెంటు చెబుతున్నాడనీ, పాఠశాల భవనం స్థలాన్ని, రోడ్డును పాక్షికంగా తెలుగు దేశం పార్టీ వారు కొందరు ఆక్రమించు కున్నారని రామ్ కుమార్ కు ఫిర్యాదు చేశారు. దీంతో ఆ కూలీలను వెంటబెట్టుకొని వచ్చి ఉపాధి అధికారులను సంప్రదించారు. వేతన బకాయిలను చెల్లించాలని రామ్ కుమార్ డిమాండ్ చేశారు. దీంతో ఎంపీడీవో, ఉపాధి హామీ పథకం అధికారి ఎస్.ఎస్.శర్మ, ఉపాధిహామీ పథకం ఏపిఓ. ఎన్.వి.వి.ఎస్. శ్రీనివాసరావు ప్రతిస్పందిస్తూ వేతనదారులు ఉపాధి పనిచేయడం, వేతన చెల్లింపులు బకాయిలు ఉన్న విషయం రెండూ వాస్తవమే అని అంగీకరించారు. ఉపాధి హామీ కూలీల హాజరు ఆన్లైన్లో నమోదు చేయడానికి గిరిజన గ్రామాల్లో మొబైల్ టవర్ సిగ్నల్స్ సరిగా లేకపోవడం, తద్వారా మోస్తరు నమోదులో సాంకేతిక సమస్యలు, కంప్యూటర్ సాఫ్ట్వేర్ సాంకేతిక సమస్యలే వేతన బకాయిలకు అసలు కారణం అని వివరణ ఇచ్చారు. ఒకటీ, రెండు వారాల వ్యవధిలో వేతన బకాయిలను మొత్తం విడుదల చేస్తామని అధికారుల ద్వయం హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ మాజీ అధ్యక్షుడు, ఎస్ఎంఐసిల్ (గవర్నమెంట్ మింట్ డైరెక్టర్) చిలుకూరి రామ్ కుమార్ తోపాటు 21 మహిళా, పురుష కూలీలు, గ్రామ పెద్దలు నందా చిన అప్పలరాజు, పక్కుర్తి బాబూరావు, కొత్తూరు గొర్లి చంటబ్బాయి, కొంతంగి బాలిపల్లి చక్రి తదితరులు ఉన్నారు.

## జిల్లాలో 40 వేల హెక్టార్లలో ప్రకృతి వ్యవసాయం సాగుకు చర్యలు : కలెక్టర్



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఈ ఏడాది 40 వేల హెక్టార్లలో ప్రకృతి వ్యవసాయం సాగు విస్తీర్ణం చేపట్టేలా చర్యలు చేపట్టి, ఆరోగ్యవంతమైన పంటలసాగు లక్ష్యంగా అడుగులు వేయాలని కలెక్టర్ పి.ప్ర శాంతి అన్నారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మం దిరంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ మనం తీసుకునే ఆహా రం ఆరోగ్యవం తంగా ఉండాలంటే ప్రకృతి సిద్ధంగా పండించే ఆహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ప్రకృతి వ్యవసాయం దిశగా అడు గులు వేసే ప్రక్రియలో మూడేళ్లపాటు ఓపికగా ఉంటే ఎరువుల ద్వారా పండించే పంటలకు ధీటుగా దిగుబడులు సాధించవచ్చ న్నారు. తర్వాత గోపాలపురంనకు చెందిన రైతు ఉండవల్లి రామకృష్ణ, దొమ్మేరుకు చెందిన రైతు సత్య నారాయణ, ఉండ్రాజవరంనకు చెందిన రైతు మురళి తెలిపారు. వీరితోపాటు పలువురు తమ అభిప్రాయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమం లో జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాయుడు, వ్యవసాయాధికారి మాధవరావు, జిల్లా హార్టీకల్చర్ అధికారి బి.సుజాతకుమారి, కేవీకే సమన్వయకర్త, శాస్త్రవేత్త డాక్టర్ యుఎస్ గోపాల్‌నాయుడు ప్రకృతి వ్యవసాయం సాగు చేసే రైతులు, అధికారులు పాల్గొన్నారు.

## వసతి గృహ విద్యార్థుల వైద్య సేవలకు యాప్

అమలాపురం, **విశ్వం వాయిస్ న్యూస్:** ప్రభుత్వ వసతిగృహ విద్యార్థులకు అత్యవసరంగా ఉచిత వైద్య సేవలు అందించేందుకు ఐసీఐసీఐ లాంబార్డు సంస్థ మొబైల్ అప్లికేషన్‌ను అభివృద్ధి చేసినట్టు కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ తెలిపారు. జిల్లాలోని సంక్షేమ వసతిగృహాలు, గురుకుల పాఠశాలలు, చైల్డ్‌కేర్ సెంటర్ల నుంచి చదువుకుంటున్న విద్యార్థులకు అత్యవసర సమయంలో ఉచిత వైద్యసేవలు అందిస్తారన్నారు. కలెక్టరేట్‌లో లాంబార్డు సంస్థ ప్రతినిధులు విద్యార్థులకు ఆరోగ్య బీమా సౌకర్యాన్ని కల్పించడానికి అభివృద్ధి చేసిన మొబైల్ యాప్‌ను ఏవిధంగా వినియోగించాలో అనే అంశంపై జిల్లాలోని సాంఘిక, వెనుకబడిన తరగతుల వసతి గృహాల సంక్షేమాధికారులు, గురుకుల పాఠశాలల ప్రిన్సిపాల్స్‌తో వర్కుషాపు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ ప్రమాదాలు జరిగినప్పుడు విద్యార్థులు నాన్ క్వాలిఫైడ్ వైద్యుల వద్దకు వెళుతుండడంతో వారు సరైన వైద్య పద్ధతులు పాటించకపోవడంతో అనేక రోగాల బారిన పడుతున్నారన్నారు. 1970 నుంచి 2000 సంవత్సరం వరకు సరైన స్టెరిలైజేషన్ పద్ధతులు పాటించకపోవడంతో జిల్లాలో హెపటైటిస్-సి బాగా వ్యాప్తి చెందిందన్నారు. ఆరోగ్య బీమా పరిధిలోకి వచ్చే విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే దగ్గరలో ఉన్న క్వాలిఫైడ్ వైద్యులు ఉన్న ఆసుపత్రులకు మాత్రమే తీసుకువెళ్లాలని సూచించారు. విద్యార్థులు ఉన్న ప్రాంతాలకు సమీపంలోని ఆసుపత్రులను, నర్సింగ్ హెూమ్‌ల ను మ్యాపింగ్ చేసినట్లు చెప్పారు. జిల్లా సాంఘిక సంక్షేమాధికారి పి.జ్యోతిలక్ష్మీదేవి, వెనుకబడిన తరగతుల సంక్షేమాధికారి పి.సత్యరమేష్, డీఎంహెచ్‌వో డాక్టర్ ఎం.దుర్గారావుదొర పాల్గొన్నారు.

## కాకినాడలో మంచినీటి సరఫరా నిలుపుదల

**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా వారు చేపట్టిన ఏ.డి.బి. రోడ్డు అనగా అచ్చంపేట జంక్షన్ నుండి సామర్లకోట వరకు చేపట్టిన రోడ్డు పనిలో భాగంగా సామర్లకోట నుండి శశికాంత్ నగర్ ఫిల్టరేషన్ ప్లాంట్ కు వచ్చు కాకినాడ నగరపాలక సంస్థ నీటి సరఫరా చేయు ప్రధాన పైపు 1500 ఎం.ఎం లైన్ పై నాలుగు చోట్ల ఇంటర్ కనెక్షన్స్ చేయు నిమిత్తం తేది:17-02-2025న సాయంత్రం నుండి ది.20-02-2025న సాయంత్రం వరకు మంచినీటి సరఫరా నిలుపుదల చేయబడును. తదుపరి తేదీ 21-02-2025న ఉదయం మంచినీటి సరఫరా యధావిధిగా ఇవ్వబడును. కావున శశికాంత్ నగర్ ఫిల్టరేషన్ ప్లాంట్ నుండి మంచినీటి సరఫరా జరుగు రిజర్వాయిర్లు శశికాంత్ నగర్, శ్రీవిద్య కాలనీ (%ఐ%-మార్ట్), భాస్కర్ నగర్ , దుమ్ములపేట, సాంబమూర్తి నగర్, %ూ.వీ.+%, శ్రీనివాస బ్యాంకు కాలనీ (గ్గోలపాడు) (1 నుండి 13, 49 మరియు 50 వార్డులు) ఏరియా పరిధిలో ఉన్న ప్రజలకు ప్రత్యామ్నాయంగా ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా చేయబడును. కావున సదరు ఏరియా ప్రజలు ముందస్తుగా మంచినీటిని నిల్వ చేసుకుని నగరపాలక సంస్థకు సహకరించవలసినదిగా తెలియచేయడమైనది. నీటి సరఫరా అత్యవసరమైనచో మంచినీటి ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయడానికి కింది నెంబర్లను సంప్రదించవలసినదిగా కోరారు.

1) 9848471415, 2)6301387834, 3) 9676770461, 4)7382042977

## కేన్సర్ ఆసుపత్రి అంకాలజీ విభాగం ఏర్పాటుకు ప్రదేశాల పరిశీలన

**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడలో నూతనంగా నిర్మించనున్న కేన్సర్ ఆసుపత్రి అంకాలజీ విభాగం ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణం పక్కన ఉన్న మున్సిపల్ అతిథి గృహం స్థలాన్ని సందర్శించారు. కాకినాడ బాలికల పాలిటెక్నిక్ కళాశాలలో నిర్మించిన 500 పడకల నూతన సమీకృత ఆయుర్వేద ఆసుపత్రిని ఆయుష్ వైద్య అధికారులు, ఏపీఎంఎస్ఐడీసీ, జీపీటీ కళాశాల సిబ్బందితో కలిసి పరిశీలించారు. చివ రి దశకు చేరుకున్న సమీకృత ఆయుర్వేద ఆసుపత్రి నూతన భవన నిర్మాణ పనులు, ఆసుపత్రికి అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి అవసర మైన స్థలం, కేన్సర్ ఆసుపత్రికి అనువైన ప్రదేశాలను మ్యాప్‌ల ద్వారా పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్యకుమారి, శ్రీనివాసు, జీపీటీ ఇన్‌చార్జి సంజయ్ తదితరులున్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో లేకపోవడంపై కలెక్టర్ ఆరా

### - ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ ప్రశాంతి





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు రోగులకు అందుబాటులో ఉండి సత్వర వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆసుపత్రి వైద్యులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం జీజీహెచ్ లో వైద్య సేవలు అందిస్తున్న పలు విభాగాలను కలెక్టర్ పరిశీలించారు. అక్కడ రోగులు పొందుతున్న వైద్య సేవలపై ఆరాటం తీసి, చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జనరల్ మెడిసిన్ విభాగా ప్రధాన వైద్యులు అందుబాటులో లేకపోవడంపై అధికారుల నుంచి కలెక్టర్ పి. ప్రశాంతి వివరాలు తెలుసుకున్నారు. డ్యూటీ డాక్టర్ అందుబాటు లో లేని సమయంలో ప్రత్యామ్నయ ఏర్పాట్లు చేయాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ ను ఆదేశించారు. విధుల్లో ఉన్న వైద్యుల నుంచి వారు అందచేస్తున్న సేవలకు సంబంధించిన వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలు కోసం వచ్చిన పలువురు రోగులు,వారి సహాయకులకు ఆసుపత్రిలో పొందుతున్న వైద్య సేవలు గురించి ఆరా తీశారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ బరిలో 35 మంది

**ఏలూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** ఉమ్మడి తూర్పు-పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో 35 మంది పోటీలో ఉన్నారు. నామినేషన్ల ఉపసం హరణ గడువు ముగిసిన 8 మంది పోటీ నుంచి తప్పుకున్నారు. మొత్తం 54 మంది అభ్యర్థులు నామినేషన్లు దా ఖలు చేయగా, 11 మంది నామినేషన్లు పరిశీలనలో తిరస్కరణకు గురయ్యాయి. పేరాబత్తుల రాజశేఖరం(కూటమి అభ్యర్థి), కాట్రు నాగబాబు, షేక్ హుసేన్, కట్టా వేణు గోపాలకృష్ణ, కాండ్రేగుల నరసింహం, కాళ్లూరి కృష్ణమోహన్, కుక్కల గోవిందరాజు, కునుకు హేమాకుమారి, కైలా లావణ్య, గౌతంబాబు కొల్లు, చిక్కాల దుర్గారావు, తాళ్లూరి రమేష్, దత్తాత్రేయ నోరి, దిడ్ల వీర రాఘవులు(ఫీడీఎఫ్), దొరబాబు యాళ్ల, నీతిపూడి సత్యనారాయణ, పినిపే నాగభూషణశర్మ, పిప్పళ్ల సుప్రజ, పేప కాయల రాజేంద్ర, బొడ్డు శ్రీనివాసరావు, బొమ్మన బోయిన వీఎస్ఆర్ మూర్తి, బొమ్మిడి సన్నిరాజ్, బండారు రామ్మోహన్‌రావు, భీమేశ్వరరావు చిక్కా, మాకే దేవిప్రసాద్, మెర్ల శాస్త్రులు, మోకన అం బేడ్కర్, రాజ పూడి, జేటీ.రామారావు, రేవులగడ్డ ముఖేష్‌బాబు, వానపల్లి శివగణేష్, ఎం శ్రీనివాస రావు, శ్రీనివాస్ విష్ణువజ్ఝల, జీవీ సుందర్, హాసన్ షరీఫ్ బరిలో నిలిచారు. గద్దె విజయలక్ష్మి, డాక్టర్ కవల నాగేశ్వరావు, పచ్చిగోళ్ల దుర్గారావు, పేరాబత్తుల సత్యవాణి, బాలాజీ గుండుమోలు, పిళ్లంగోళ్ల లీలా నగేష్, సత్తిరాజు స్వామి, చక్రపాణి. తూర్పు-పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు (ప్రస్తుత) ఆరు జిల్లాల్లో 456 పోలింగ్ కేంద్రాలను అధికారులు సిద్ధం చేశారు. 3,14,984 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకో నున్నారు. పురుష ఓటర్లు 1,83,347 మంది కాగా, మహిళా ఓటర్లు 1,31,618 మంది ఉన్నారు.

## విజిబుల్, ఫ్రెండ్లీ పోలీసింగ్‌కి ప్రాధాన్యం ఇవ్వాలి: ఎస్పీ

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** విజిబుల్, ఫ్రెండ్లీ పోలీసింగ్‌కి ప్రాధాన్యం ఇవ్వ డంతోపాటు విద్యాలయాలు, హెూటల్స్ వంటి ప్రదేశాల్లో నిఘా పటిష్టం చేయాలని ఎస్పీ నరసింహ కిషోర్ ఆదేశించారు. గురువారం రాజమహేంద్రవరం లోని ప్రకాశ్‌నగర్ పోలీస్ స్టేషన్‌ని ఆయన తని ఖీ చేశారు. స్టేషను పరిసరాలను గమనించడంతోపాటు రికార్డులను పరిశీలించారు. స్టేషనుకు వచ్చే వారితో మర్యాదగా వ్యవహరించి సమస్యను పరిష్కరించే దిశగా సత్వర ప్రయత్నం చేయాలన్నారు. రాత్రి వేళల్లో గస్తీని పెంచాలని, బీట్ల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తుండాలని సూచించారు. రౌడీ షీటర్ల కదలికలను గమనిస్తూ అవసరమైతే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అసాంఘిక కార్యకలా పాలు నిర్వహించడం వంటివి చేసేవాళ్లను ఉపేక్షించవద్దన్నారు. స్టేషను పరిధిలోని నేరాలు, దర్యాప్తు వంటి అంశాలను సీఐ బాజీలాల్ వివరించారు. సెంట్రల్ జోన్ డీఎస్పీ కె.రమేశ్‌బాబు పాల్గొన్నారు.

## వినియోగదారులు వస్తు నాణ్యతను పరిశీలించాలి

### - డిసిపిసి సభ్యులు గొట్టిముక్కల



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** వినియోగదారులు వస్తునాణ్యత ను పరిశీలించి కొనుగోలు చేయాలని జిల్లా వినియోగదారుల రక్షణ మండలి సభ్యులు గొట్టిముక్కల అనంతరావు పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ వారి ఆదేశాల మేరకు శుక్రవారం రాజమహేంద్రవరం, లాల చెరువు హౌసింగ్ బోర్డ్ కాలనీ వద్ద గల రైతు బజార్ లో వినియోగదారుల అవగాహన సదస్సును కన్స్యూమర్ వాయిస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. విజిలెన్స్ కమిటీ సభ్యులు ధర్నాల కోట వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి అనంతరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ వినియోగదారుల చట్టాలను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని, ముఖ్యంగా రైతు బజార్లో నిర్దేశించిన ధరలకు కూరగాయల విక్రయించాలన్నారు. వినియోగదారులతో స్నేహపూర్వకంగా మెలగాలని రైతులకు సూచించారు. జిల్లా కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ వారి ఆధ్వర్యంలో ధరల నియంత్రణకు చర్యలు చేపడుతున్నారని పేర్కొన్నారు. సైబర్ క్రైమ్ బారిన పడితే వెంటనే 1930కు ఫోన్ చేయాలని సూచించారు. అనంతరం ఎలక్ట్రానిక్ కాటాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, వినియోగదారులు పాల్గొన్నారు.



## శ్రీకృష్ణపట్నం గ్రామంలో పేరబత్తుల రాజశేఖరంను గెలుపుకు కరపత్రాలు పంపిణీ



**రాజానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజానగరం నియోజకవర్గం శాసన సభ్యులు బత్తుల బలరామకృష్ణ ఆదేశానుసారం మేరకు ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ఈనెల 27న పురస్కరించుకుని ఉమ్మడి గోదావరి జిల్లాల కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని రాజానగరం మండలం శ్రీకృష్ణపట్నం గ్రామంలో గల సచివాలయాలు, స్కూల్స్ మరియు ఇతర ప్రభుత్వ శాఖల గ్రాడ్యుయేట్ ఓటర్ల వద్దకు జనసేన తెలుగుదేశం బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు,జనసైనికులు వెళ్లి కరపత్రాలు అందించి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణపట్నం గ్రామ సర్పంచ్ కిమిడి శ్రీరామ్, బత్తుల నాగేశ్వరరావు, తానింకి నాగేశ్వరరావు, దేనేడి మణికంఠ స్వామి, కోలా బుచ్చిరాజు, అడబాల హరికృష్ణ,కోలా చిన్న బుచ్చి రాజు,మహిళలు కూటమి సభ్యులు పాల్గొన్నారు.

## రాజానగరం నియోజకవర్గంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో కూటమి నాయకులు



సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్: రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఆదేశాల మేరకు రాజనగరం నియోజకవర్గంలో ఓటమి నాయకులు పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం కొనసాగిస్తున్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ఈనెల 27న పురస్కరించుకుని ఉభయ గోదావరి జిల్లాల కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సీతానగరం మండలం సీతానగరం గ్రామంలో గల ఎమ్మార్వో కార్యాలయం, రిజిస్ట్రార్ కార్యాలయం మరియు బ్యాంకు లలో గల గ్రాడ్యుయేట్ ఓటర్ల వద్దకు జనసేన తెలుగుదేశం బిజెపి నాయకులు వెళ్లి కరపత్రాలు అందించి వారి మద్దతును కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు, మండల నాయకులు, జనసేన తెలుగుదేశం బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.



# 'కర్నూలు'కు సంజీవయ్య పేరు పెట్టాలి

**- సంజీవయ్య 104వ జయంతి వేడుకలు**
**- సంజీవయ్యకు టి.కె,దళిత సంఘాల నేతలు నివాళి**



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య పేరును ఆయన జన్మించిన కర్నూలు జిల్లాకు పెట్టాలని తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ టికె విశ్వేశ్వర్ రెడ్డి,రాష్ట్ర ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘాల అధ్యక్షులు తాళ్లూరు బాబు రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా జిల్లా ఎస్సీ ఎస్టీ ఉద్యోగ సంఘాల అధ్యక్షులు కోరుకొండ చిరంజీవి ప్రభుత్వాన్ని కోరారు. సంజీ వయ్య 104వ జయంతి కార్యక్రమం స్థానిక గోకవరం బస్టాండ్ వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహం వద్ద శుక్రవారం ఎస్సీ ఎస్టీ ఉద్యోగ సంక్షేమ సంఘాలు,అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ టికె విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొని సంజీవయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాళ్లూరి రాజేంద్రప్రసాద్,జిల్లా అధ్యక్షులు కోరుకొండ చిరంజీవిలు మాట్లాడుతూ అతి పేద కుటుంబంలో పుట్టిన దామోదరం సంజీవయ్య, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత విద్య అభ్యసించి రాజకీయాల్లో రాణించారు అన్నారు. ముఖ్యమంత్రిగా నీతి నిబద్ధతతో పనిచేసి పేద, బడుగు, బలహీన వర్గాలకు ఎనలేని సేవలు అందించారని అన్నారు.పింఛను పథకం, కార్మకులకు బోనస్ పథకాలు ప్రవేశ పెట్టారని, పేద ప్రజలకు 6లక్షల ఎకరాల భూమిని పంపిణీ చేశారని తెలిపారు.ఆయన పేరును కర్నూలు జిల్లాకు పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.టికె విశ్వేశ్వరరెడ్డి, దళిత నాయకులు కాశి నవీన్ కుమార్, దారా ఏసురత్నం లు మాట్లాడుతూ సంజీవయ్య తొలి దళిత ముఖ్యమంత్రిగా పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతగానో పాటుపడ్డారని కొనియాడారు. ఆయన ప్రవేశపెట్టిన పింఛన్లు పథకం నేటికీ ఏ ఆధారం లేని వృద్దులు, వికలాంగులు, వితంతువులకు ఆసరాగా నిలుస్తున్నాయన్నారు. అలాగే కేంద్ర మంత్రిగా కార్మికులకు బోనస్ ప్రవేశపెట్టిన ఘనత సంజీవయ్యకే దక్కుతుందన్నారు. అటువంటి మహా నేతను రాష్ట్ర ప్రజలంతా గుర్తుంచుకునే విధంగా కర్నూలు జిల్లాకు ఆయన పేరు పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు కొంకి రమేష్, సోమాబత్తుల విజయకుమార్, జంగం సుబ్బారావు,మానుకొండ దేవిడ్,కుసుమ వీరాస్వామి, ఉసురుమర్తి రామారావు,మోతా నాగలక్ష్మి, ఎన్ బేబీ,రఫేయేలు, ఎం రాజబాబు, చిట్టిబాబు తదితరులు పాల్గొని సంజీవయ్య కు ఘనంగా నివాళులర్పించారు.

# యువత క్రీడాల్లో ప్రతిభ కనబరచాలి

**- రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు**
**- ఘనంగా ప్రారంభమైన చత్రపతి శివాజీ మహారాజ్ కబడ్డీ పోటీలు**



**గోకవరం, విశ్వం వాయిస్ న్యూస్:** యువత క్రీడల్లో ప్రతిభ కనబరిచి, గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎదగాలని, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు,బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు అన్నారు. కంబాల శ్రీని వాసం ావు ఆధ్వర్యం లో చత్రపతి శివాజీ మహారాజ్ జన్మదినం సందర్భంగా గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ ప్రాంగణంలో జగ్గంపేట రాజానగరం,రంపచోడవరం, మూడు నియోజకవర్గ పరిధిలో చత్రపతి శివాజీ మహారాజ్ ఫాలోవర్స్ పర్యవేక్షణలో వారం రోజులు పాటు నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలు గురువారం రాత్రి ఘనంగా ప్రారంబ ్మయ్యాయి. ప్రముఖ ఆధ్యాత్మిక గురువు శ్రీకాకుళం ప్రసాద్,కంబాల శ్రీనివాసరావు, రిబ్బన్ కటింగ్ చేసి, కొబ్బరికాయ కొట్టి పోటీలను ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లా డుతూ క్రీడాకారులకు తగిన ప్రోత్సహం అందిస్తామన్నారు.చుట్టు పక్కల ప్రాంతాలలో ఎక్కడ లేని విధంగా భారీ ఏర్పాట్లతో ఘనంగా కబడ్డీ పోటీలు నిర్వహించడం జరిగింద న్నారు. విజేతలకు భారీ నగదు బహు మానంతో పాటు, పెద్ద, పెద్ద కప్పులు అందజే స్తామన్నారు. అలాగే పోటీల్లో ఓడిపోయిన టీమ్ లకు కూడా బహు మతులు అందజేయడం జరుగుతుందన్నారు. మొదటి రోజు బావోజిపేట అండ్ తంటికొండ, పజిల్లాబాద్ అండ్ రఘుదేవపురం, గోకవరం అండ్ నెల్లిపూడి, తంటికొండ జూనియర్స్ అండ్ గరగపాలెం, గాదెలపాలెం అండ్ అచ్చుతాపురం, అచ్చయ్యపేట అండ్ మల్లిశాల టీంలు పాల్గొన్నాయి. వీరిలో బావోజిపేట, రఘుదేవపురం, గోకవరం, మల్లిశాల, గాదెలపాలెం, తంటికొండ జూనియర్, టీంలు విజేతగా నిలిచారు.ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్,డాక్టర్ వల్లూరి జగన్నాథరావ్ శర్మ,కట్టా కళ్యాణ్, బత్తుల నానాజీ,ఉంగరాల మణిరత్నం,నరేష్ బీజేపీ దళిత యువత తదితరులు పాల్గొన్నారు.

### సీఎం చంద్రబాబును కలిసిన రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం రాజానగరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మరియు కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి సీఎం చంద్రబాబును కలిసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పురుషోత్తపట్నం ఎత్తి పోతల పథకం రైతుల సమస్యలపై సీఎం చంద్రబాబుకు వినతి పత్రం అందజేసినట్లు తెలియచేశారు. రైతుల సమస్యలపై సీఎం సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## దివ్యాంగులను గుర్తించేందుకు ఇంటింటా సర్వే చేస్తున్న పారా లీగల్ వాలంటీర్స్

**- 0 నుండి 18 సం.,రాలలోపు ఉన్న దివ్యాంగులకు పెన్షన్ రాకపోతే టోల్ ఫ్రీ నెంబర్ 15100 కు సంప్రదించండి.**



**రంపచోడవరం, విశ్వం వాయిస్ న్యూస్:** దివ్యాంగులను గుర్తించేందుకు ఇంటింటా సర్వే చేస్తున్న పారా లీగల్ వాలంటీర్స్,0 నుండి 18 సం.,రాలలోపు ఉన్న దివ్యాంగులకు పెన్షన్ రాకపోతే టోల్ ఫ్రీ నెంబర్ 15100 కు సంప్రదించండి.ఈ సందర్భంగా డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ రాజమహేంద్రవరం,మండల న్యాయ సేవాధికార సంస్థ రంపచోడవరం పారా లీగల్ వాలంటీర్ తెల్లం శేఖర్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం, దేవీ పట్నం మండలం,మంటూరు గ్రామ పంచాయితీ పరిధిలోని పెద్ద భీం పల్లి-2 అర్ అండ్ అర్ కాలనీ మడి పల్లి గ్రామంలో ఈ రోజు దివ్యాంగులు గుర్తించే కార్యక్రమం ద్వారా ఇంటి ఇంటికి వెళ్ళి దివ్యాంగులైన రాచ రాజ శేఖర్ రెడ్డి తండ్రి లచ్చి రెడ్డి,ముర్ల వెంకట రమణ రెడ్డి తండ్రి అబ్బాయి రెడ్డి,ముర్ల ప్రేమ కుమారి తండ్రి వెంకట గిరి రెడ్డి,తోకల కృష్ణ రాజు తండ్రి వెంకట గిరి అనువారిని వారి కుటుంబ సభ్యులను కలసి దివ్యాంగుల పెన్షన్ వస్తుందో లేదో అడిగి తెలుసుకున్నమన్నారు.0 నుండి 18 సం.,రాలు లోపు ఉన్న దివ్యాంగులకు ఎవరికైనా పెన్షన్ రాని ఎడల మండల న్యాయ సేవా అధికార సంస్థ రంపచోడవరం ల్యాండ్ నెంబర్:08864 243 248 కు లేదా జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ టోల్ ఫ్రీ నెంబర్ 15100 కు పూర్తి వివరాలకు కోసం సంప్రదించంగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ రాజమహేంద్రవరం,మండల న్యాయ సేవాధికార సంస్థ రంపచోడవరం పారా లీగల్ వాలంటీర్ కారం రామన్న దొర, ఎం.ఎల్.హెచ్.పి పి.చంద్రకళ,జి.ఎస్.ఏ.ఎన్.ఎం. కె.రామ తులసి,అంగన్వాడి కార్యకర్త వి.రామ తులసి,ఆయా కె. మంగ,ఆశ వర్కర్ కె.వీరాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ అర్బన్ ఒకటవ మండల కమిటీ ప్రమాణ స్వీకారం

**- అందరూ క్రమశిక్షణతో పనిచేయ్యాలి**
**- జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజమండ్రి అర్బన్ అసెంబ్లీ బిజెపి 1వ మండల అధ్యక్షురాలు శ్రీమతి తుమ్మగుంట రమణమ్మ ఆధ్వర్యంలో మండల కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం స్థానిక నారాయణపురం వద్ద నిర్వహించారు.మండల ఉపాధ్యక్షులుగా తూతిక బాలసుబ్రహ్మణ్యం, తాళం బాస్కర్ ,కాలెపు సత్య మురళీధర్, వేల్పూరి సాంబయ్య, మావూరి సాంబ శివరావు, అర్థాల కుమార్ బాబు, మండల ప్రధాన కార్యదర్శి లుగా తణుకు రామారావు, మావూరి సత్యనారాయణ, కార్యదర్శిలుగా పిచ్చుక వరలక్ష్మి, బొమ్మనమైన గండిరాజు ,బెల్లం జయలక్ష్మి, బెజవాడ నర్సింహులు,కుమిలి శ్రీదేవి ,కోశాధికారిగా జలగడుగుల వెంకటరమణ, ఓబీసీ మోర్చా మండలం అధ్యక్షుడుగా మావూరి సత్తిబాబు, మహిళా మోర్చా మండలం అధ్యక్షురాలిగా దువ్వాడ పుష్ప కుమారి, ఎస్సీ మోర్చా అధ్యక్షుడుగా యాలంకి దావీదు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర పాల్గొని బాధ్యతలు తీసుకున్న వారికి దిశానిర్దేశం చేశారు.నాగేంద్ర మాట్లాడుతూ పార్టీ విధి విధానాలకు అనుగుణంగా అందరూ క్రమశిక్షణతో పనిచేస్తూ పార్టీ అభ్యున్నతి పాటు పడాలని పిలుపునిచ్చారు. మరో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా పూర్వ అధ్యక్షుడు బొమ్ముల దత్తు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త ఒక సైనికుడిగా బాధ్యతలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బూరా రామచంద్ర రావు, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కాలెపు సత్య సాయిరామ్ ,జిల్లా కోశాధికారి కొంతం కృష్ణ ,యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు కందికొండ రమేష్ ,అసెంబ్లీ కో కన్వీనర్ గోలుగూరి రత్నారెడ్డి , బండి సత్యప్రసాద్ ,పలివెల వీర్రాజు , కొమ్మన ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తాను మర్యాదపూర్వకంగా కలిసిన పెందుర్తి అభిరామ్




**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తాను సి.ఎం ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ (మినిస్టర్) పెందుర్తి వెంకటేష్ తనయుడు పెందుర్తి అభిరామ్ మర్యాదపూర్వకంగా కలిశారు. రాజానగరం నియోజకవర్గంలోని పలు అంశాలను వారి దృష్టికి తీసుకెళ్లారు. అదే విధంగా సోషల్ మీడియాలో వ్యక్తులను కించపరుస్తూ వస్తున్న పోస్టులపై వారు ఏ పార్టీకి చెందిన వారైనా వారిపై తగు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.

తగు చర్యలు తీసుకుంటామని డి.జి.పి హామీ ఇవ్వడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం అసభ్యకర పోస్టులు పెట్టిన వారిపై తప్పక చర్యలు తీసుకుంటారని తెలియజేయడం జరిగిందని ఆయన అన్నారు.

## జనసేన పార్టీకి గుర్తురద్దు చేయ్యాలి


**- గుర్తింపు జాబితా నుండి తొలగించాలి**
**- మేడా శ్రీనివాస్ ,డిమాండ్,**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** తెలంగాణా రాష్ట్ర ఎన్నికల కమిషన్ "రిజిస్టర్డ్" రాజకీయ పార్టి లకు ద్రోహం చేయుట అన్యాయ మైన చర్య .. గుర్తింపు అర్హత లేక పోయినా " జనసేన" పార్టిని తెలంగాణా రాష్ట్ర గుర్తింపు రాజకీయ పార్టిల వరుస సంఖ్యలో చేర్చుటం నిబంధనలకు విరుద్ధం మరోసారి అడ్డదారిలో "జనసేన" పార్టి పవన్ కళ్యాణ్ "గాజుగ్లాస్" గుర్తు పొందటం చట్ట విరుద్ధం కాదా ! ఎన్నికల నిబంధనలకు పాతరేసిన తెలంగాణా రాష్ట్ర ఎన్నికల సంఘం. ప్రజాస్వామ్యన్ని కూని చేయటం వంటిది . ఈ మేరకు జనసేన పార్టీని గుర్తింపు రాజకీయ పార్టీల జాబితా నుండి తొలగించి "గాజుగ్లాస్" గుర్తు ను రద్దు చేయాలి. చట్టాలను గౌరవించాలి.. అడ్డగోలుగా ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో గుర్తింపు దక్కించుకున్న జనసేన తెలంగాణాలో కూడా అదే ఫార్ములా తో గాజుగ్లాస్ గుర్తు పొందటం దురదృష్టం . తెలంగాణాలో జరగబోయే జడ్పిటిసి, ఎంపిటీసీ ఎన్నికల్లో జనసేన కు మేలు చేయాలనే దురుద్దేశ్యం తోనే గాజుగ్లాస్ గుర్తు ను పొందే విధంగా అధికార కుట్ర అధికార దుర్వినియోగం జరుగుతుంది. తెలంగాణా రాష్ట్రంలో గల రిజిస్టర్డ్ రాజకీయ పార్టి లన్ని ఈ అన్యాయాన్ని ప్రశ్నిద్దాం. ప్రజాస్వామ్యాన్ని రక్షించు కుందాం . జనసేన కు గాజుగ్లాస్ గుర్తు కేటాయింపు పై తెలంగాణా రాష్ట్ర ఎన్నికల కమిషన్ అఖిలపక్ష సమావేశం ఎందుకు నిర్వహించలేదో చెప్పాలి . జనసేన పార్టి ని ఏ అర్హతతో గుర్తింపు రాజకీయ పార్టిల జాబితాలో చేర్చారో తెలంగాణా రాష్ట్ర ఎన్నికల కమిషన్ వివరణ ఇవ్వాలి. ఈ మేరకు తెలంగాణా రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు పిర్యాదు చేసిన "రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ " అధ్యక్షులు మేడా శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా రౌతు తాతాలు 45 వ వర్ధంతి

**- థియేటర్ సిబ్బంది,జట్టు కార్మికులకు అన్నదానం**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** నగరంలోని రంభ,ఊర్వశి,మేనక థియేటర్ల వ్యవస్థాపకులు దివంగత రౌతు తాతాలు 45 వ వర్ధంతి కార్యక్రమాన్ని శుక్రవారం కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు.థియేటర్ ఆవరణలో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో రౌతు తాతాలు చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులర్పించారు. అనంతరం థియేటర్ సిబ్బంది, కూరగాయల మార్కెట్ జట్టు కార్మికులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా రౌతు తనయుడు,మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్య ప్రకాశరావు మాట్లాడుతూ తమ తండ్రి దివంగత తాతాలు నిర్మించిన రంభ ఊర్వశి మేనక థియేటర్లు నగరంలో ఒక ప్రత్యేకతను సంత రించుకున్నా యని పేర్కొన్నారు. ఈ థియేటర్లలో సినిమా చూసేందుకు ప్రేక్షకులు ఎంతో ఆసక్తి చూపే వారని, థియేటర్ల మెయిన్టనెన్స్,ఏసి, సౌకర్యవంతం గా కూర్చొనే సీట్లు, పరిశుభ్రత తమ థియేటర్లకు జనం వచ్చేలా చేసేవని గుర్తు చేశారు.ఆ రోజుల్లో తమ థియేటర్ల వద్ద బ్లాక్ టిక్కెట్స్ అమ్మకుండా కట్టుదిట్టమైన చర్యలను తమ తండ్రి రౌతు తాతాలు తీసుకున్నారని చెప్పారు. అందుకే ఇప్పటికీ ప్రేక్షకుల ఆదరాభిమానాలు తమ థియేటర్లకు ఉన్నాయని సంతోషంవ్యక్తంచేశారు. కార్యక్రమంలో రౌతు శ్రీనివాస్, రౌతు సూర్య వరుణ్, రౌతు కిరణ్,రౌతు వెంకట అప్పారావు,ఇయ్యపు మాధవ్,ఇయ్యపు మురళీ, రుంకాని విజయ్,లోలుగు శేఖర్,మాజీ కార్పొరేటర్ వాకచర్ల కృష్ణ,పెదిరెడ్ల శ్రీనివాస్,ఉదయ భాస్కర్,తవులూరి ప్రసాద్, గాడాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జక్కంపూడితో తాజా రాజకీయాలపై చర్చించిన ముద్రగడ

**-భవిష్యత్ కార్యాచరణ పై వ్యూహం**



కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్: ఎన్డీఏ ప్రభుత్వం అధికారం చేపట్టి ఎనిమిది మాసాలు కావస్తున్న సూపర్ సిక్స్ వంటి పథకాలు నేటికీ ప్రజలకు అందడం లేదనివైయస్సార్సీపి రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు రాజానగరం మాజీ శాసన సభ్యులు జక్కంపూడి రాజా అన్నారు. శుక్రవారం రాజమహేంద్రవరంలో జక్కంపూడి స్వగృహంలో మాజీ మంత్రి వైసిపినాయకులు ముద్రగడ పద్మనాభం, వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు వైయస్సార్సీపి కేంద్ర కమిటీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి మర్యాద పూర్వకంగా కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా సూపర్ సిక్స్ పథకాలను ఎంతవరకు అమలు చేస్తుందన్న విషయంపై చర్చించారు.

జక్కంపూడి విజయ లక్ష్మి ఆరోగ్య పరిస్థితిని ముద్రగడ అడిగి తెలుసు కున్నారు.ఈ కార్యక్రమంలో జక్కంపూడి గణేష్, మాజీ డిసిసిబి చైర్మన్ ఆకుల వీర్రాజు,మాజీ నగర అధ్యక్షులు నందేపు శ్రీనివాస్,గౌతు స్వామి,తోట రామకృష్ణ, పలువురు వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేరాబత్తుల రాజశేఖరంని ఈసి డిస్ క్వాలిఫై చేసి ప్రజాస్వామ్యం ని కాపాడాలి

**- అభ్యర్థి జాబితా విషయంలో నంబర్ కేటాయించడంలో పలు సందేహాలు ఉన్నాయి**

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంని ఈసి డిస్క్వాలిఫై చేయాలని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థి జీవి సుందర్ సందర్భంగా డిమాండ్ చేశారు. స్థానిక రాజమండ్రి రాజీవ్ గాంధీ కళాశాల ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి అభ్యర్థి ఓటర్లకి ట్రాన్స్పోర్ట్ కి టికెట్లు ఏర్పాటు చేస్తున్నార ని దీనిపై సీఈఓ కి మెయిల్ పంపాను అని సుందర్ తెలిపారు.రిటర్నింగ్ ఆఫీసర్ స్పందించి వెంటనే పేరాబత్తుల రాజశేఖరం ని డిసక్వాలిఫై చేసి ప్రజాస్వామ్యం ని కాపడాలని సుందర్ విజ్ఞప్తి చేసారు...ఎమ్మెల్సీ అభ్యర్థి జాబితా విషయంలో నంబర్ కేటాయించడంలో పలు సందేహాలు ఉన్నాయని అన్నారు.ఆల్ఫాబెట్ ఆర్డర్లో పిడిఎఫ్ అభ్యర్థి వీర రాఘవులు కి స్వతంత్ర అభ్యర్థి నైనా తనకి దీని ప్రాతిపదిక మీద నంబర్ ఇచ్చారన్న సందేహాలు ఉన్నాయన్నారు. క్యూఆర్ కోడ్ స్కాన్ ద్వారా ఓటర్లకు ఎలా మభ్యపెడుతున్నారో సుందర్ లైవ్ లో వివరించారు... నా బాధ్యతగా అత్యతుల యొక్క లోపాలను అభ్యంతరాలను రిటర్నింగ్ ఆఫీసర్ కు తెలిపానని అది నా బాధ్యతని సుందరన్నారు.. టిడిపి టిడిపి అభ్యర్థి వాటర్ స్లిప్స్ లో పాటు ఫోన్ నెంబర్లు అడ్రస్ లో జియో లొకేషన్ కూడా ఉన్నాయని ఆయన ఆరోపించారు.. కేవలము క్యాండిట్ యొక్క అడ్రస్ లో మాత్రమే ఇచ్చారని ఫోన్ నెంబర్లు ఏమీ ఇవ్వలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తొమ్మిదో తారీఖున నేను లెటర్ ఇచ్చానని 12వ తారీఖున సీఈఓ కి మెయిల్ ఫార్వర్డ్ చేశాను 13న రిటర్నింగ్ ఆఫీసర్ కి కంప్లైంట్ చేయడానికి వెళితే ఆయన లేకపోవడంతో డిఆర్ఓ కి కంప్లైంట్ కాపీ ఇచ్చానని తెలిపారు.టిడిపి అభ్యర్థి ఓటర్లని ఎలా ప్రలోభ పెడుతున్నారో మానిటర్ పై లైవ్ లో చూపిస్తూ ఇది ఓటర్లకు చేరాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ప్రజలు ఇవన్నీ గమనించి, ప్రజలే న్యాయ నిర్ణయతలు అని తనను గెలిపించాలని అర్థించారు.



# న్యాయమూర్తిపై దాడిని ఖండించిన న్యాయవాదులు



## - నిరసన తెలిపిన భద్రాచలం బార్ అసోసియేషన్

**ఎటపాక / భద్రాచలం, విశ్వం వాయిస్ న్యూస్ :** రంగారెడ్డి జిల్లా అదనపు జిల్లా న్యాయమూర్తిపై శిక్ష పడిన ఖైదీ చెప్పు విసిరిన విషయాన్ని ఖండిస్తూ శుక్రవారం భద్రాచలం బార్ అసోసియేషన్ న్యాయవాదులు తమ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది కొడాలి శ్రీనివాసన్ మాట్లాడుతూ న్యాయమూర్తిపై జరిగిన దాడి న్యాయ వ్యవస్థపై జరిగినట్లేనని అన్నారు. నిందితున్ని కఠినంగా శిక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.శ్రీనివాసాచారి, సీనియర్ న్యాయవాదులు పల్లపు మస్తాన్ బాబు, పేరాల వెంకటేశ్వర్లు, పేరాల నాగరాజు, అవులూరి సత్యనారాయణ, పామరాజు తిరుమలరావు , తాతా లలిత, సాధనపల్లి సతీష్, మల్లేష్, గౌతమ్, బి.శారద, సంధ్య, తరుణి, విజ్జగిరి రవితేజ , కొత్తపల్లి రాంబాబు, పి.ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజవొమ్మంగి 400ఎకరాల్లో పళ్ళ తోటలు

# ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరు అయ్యాయి




### ఏపీవో రెడ్డి బాబు

**రాజవొమ్మంగి విశ్వం వాయిస్ న్యూస్** ఉపాధి హామీ పథకం ద్వారా రాజవొమ్మంగి మండలం లో 400ఎకరాల్లో పళ్ళ తోటలు మంజూరు అయ్యాయని ఏ పీ ఓ రెడ్డిబాబు శుక్రవారం తెలిపారు. మండలంలో వట్టిగడ్డ గ్రామంలో శుక్రవారం రోజు గార్ దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మామిడి, జీడిమామిడి, ఆయిల్ పామ్, తోటలు పెంచే ఆసక్తి ఉన్న రైతులు తమ పొలాల వివరాలను ఉపాది హామీ సిబ్బంది కి అందజేయాలన్నారు.







# పీసా చట్టంపై అందరూ అవగాహన పెంచుకోవాలి

### ఏపియస్ఐఆర్డి పరిశీలన అధికారి రమేష్

**రాజవొమ్మంగి విశ్వం వాయిస్ న్యూస్**

రాజవొమ్మంగిలో పంచాయతీ రాజ్ కమిషనర్ శ్రీ కృష్ణ తేజ ఏపియస్ఐఆర్డి డైరెక్టర్ మొహమ్మద్ దివాన్ మైదీన్ వారు ఏజెన్సీ మండలాల్లో పిసా చట్టం కొరకు శిక్షణ తరగతులు పై ఇచ్చిన ఆదేశాలు మేరకు ఏజెన్సీ షెడ్యూలు ఏరియాలో ఉన్న గిరిజనులు, గిరిజనేతరలు పీసా చట్టం పై అవగాహన కలిగి ఉండాలని శిక్షణ పరిశీలన అధి కారి శ్రీ రమేష్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి,జెడ్పిటిసి, కో- ఆప్టెడ్ సభ్యులు,ఎంపిటిసిలు, సర్పంచ్లు, పీసా గ్రామ సభ ఉప అద్యక్షులు, కార్యదర్శులు,వార్డ్ సభ్యులు, మండల లైన్ డెపార్ట్మెంట్స్ అధికారులు,పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది,స్వయం సహాయక బృంద సభ్యులకు 13.02.2025 నుండి 22.02.2025 వరకు ఏర్పాటు చేయబడిన 9 రోజులు పాటు జరుగు పీసా చట్టం పై శిక్షణ తరగతుల కార్యక్రమానికి అందరూ హాజరయ్యి పీసా చట్టం అమలుకు సహకరించాలని తెలుపుతూ శుక్రవారం వార్డు సభ్యుల శిక్షణ తరగతులో ఏపియస్ఐఆర్ డి, పరిశీలన అధికారి శ్రీ రమేష్ కోరారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పీసా చట్టం అంటే పంచాయతీ రాజ్ చట్టానికి ఎక్స్టెంషన్ అని, షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనులు



సొంత ఆలోచనలతో స్వయం పరిపాలన చేసుకోవడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. రాజ్యాంగం కల్పించిన ఈ చట్టం ద్వారా గిరిజనులకు ఎంతో మేలు కలుగుతుందని, విద్య,వైద్యం, ఉపాధి, త్రాగునీరు, అభివృద్ధి తదితర అంశాలలో పీసా గ్రామసభలు ద్వారా స్వయం నిర్ణయాలు తీసుకొని అభివృద్ధి ప్రణాళికలు తయారు చేసి అమలు చేయవచ్చని అన్నారు. ఈటిసి సామర్లకోట శిక్షణ కేంద్రం నుంచి వచ్చిన అబ్జర్వర్ పద్మజ శిక్షణ తరగతుల ఉద్దేశించి అందరూ శిక్షణ కార్యక్రమం ఉపయోగించుకొని పీసా చట్టం పై అవగాహన కల్పించుకోవాలని తెలిపారు మండల అభివృద్ధి అధికారి వారు మాట్లాడుతూ పీసా చట్టం యొక్క ఆవశ్యకతను వివరిస్తూ షెడ్యూల్ ప్రాం తాలలో పీసా చట్టం యొక్క ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో ఎంఓటిలు ఎం కోటేశ్వరరావు ఇంచార్జ్ (ఈఓఆర్డి ),పంచాయతీ కార్యదర్శులు కోనేటి రాంబాబు,రొంగల కిశోర్, సుమర్ల రాంబాబు, గోవిందరాజు ,కె బాలురెడ్డి ,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# కూటమి పట్టుభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి



**కూనవరం విశ్వం వాయిస్ న్యూస్:**

అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలంలో కూటమి నాయకులు ఆధ్వర్యంలో ఉభయ గోదావరి జిల్లాల పట్టుబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు పట్టుభద్రులకు పిలుపునిచ్చారు. శుక్రవారం కూనవరంలో పట్టుభద్రులతో సమావేశం సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న కాలంలో నిరుద్యోగుల సమస్యలు తీర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ సందర్భంగా పట్టుబద్రులు అనేక సమస్యలను నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. పోలవరం ముంపు మండలాలు కావటంతో రానున్న కాలంలో తమ సమస్యలను ముఖ్యమంత్రి దగ్గరికి తీసుకువెళ్లాలని ఈ సందర్భంగా వారు కోరారు. రంపచోడవరం ఎమ్మెల్యే శిరీష దేవి సహకారంతో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సహకారంతో తప్పక నిరుద్యోగ సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు బరపాటి ప్రకాష్ రావు టిడిపి నాయకులు ఎడవల్లి భాస్కరరావు మాజీ ఎంపీపీ పోడియం అప్పారావు బిజెపి నాయకులు నోముల రామారావు జనసేన మండల అధ్యక్షులు దాసరి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# కాలనీల్లో దొంగతనాల నియంత్రణలో భాగం కండి

## భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ సూచన అయ్యప్ప , రెవెన్యూ కాలనీవాసులకు అవగాహన సదస్సు



**ఎటపాక / భద్రాచలం , విశ్వం వాయిస్ న్యూస్ :** ఇటీవల పట్టణంలో జరుగుతున్న దొంగతనాల నియంత్రణలో ప్రతి ఒక్కరూ భాగం కావాలని భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ సూచించారు. స్థానిక ఏఎస్పి కార్యాలయంలో శుక్రవారం నాడు ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ ఆధ్వర్యంలో అయ్యప్ప కాలనీ, రెవెన్యూ కాలనీ ముఖ్యులను పిలిచి సదరు కాలనీలలో నివసించు మిగతా ప్రజలతో సంయుక్తంగా దొంగతనాల నియంత్రణపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో అక్కడక్కడ దొంగతనాలు జరుగుతున్నాయని, వాటిని నియంత్రించాలంటే ఆయా కాలనీలలో కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని , అదేవిధంగా సిసి కెమెరాలు ప్రతి వీధి కార్నర్ల వద్ద ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అపరిచిత వ్యక్తులు కల్పించినట్లయితే పోలీసు వారికి వెంటనే సమాచారం అందించాలన్నారు. దొంగతనాల నియంత్రణలో మీ అందరి సహాయ సహకారాలు అందించాలని , అలాగే సైబర్ నేరాలకు గురించి , గంజాయి ఇతరత్రా మాదక ద్రవ్యాల గురించి ఈ సమావేశంలో ఏఎస్పి చర్చించారు. ఈ సమావేశంలో భద్రాచలం సర్కిల్ ఇన్స్పెక్టర్ బి రమేష్, సిబ్బంది, అయ్యప్ప కాలనీ, రెవెన్యూ కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఒకే ఊర్లో రెండు మండలాలు

## మండలాలకి అంగనవాడి కేంద్రం ఏర్పాటు చేయండి రాజుపేట గిరిజనుల ఆవేదన



**రాజవొమ్మంగి విశ్వం వాయిస్ :** మా గ్రామంలో అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలని రాజవొమ్మంగి మండలం రాజుపేట గిరిజనులు కోరుతున్నారు. ఐదేళ్లలోపు 32మంది బాలలు ఉన్నారన్నారు రెండు వీధులుగా ఉన్న తమ గ్రామంలో ఎగువవీధి కొయ్యూరు మండలంలోకి దిగువ వీధి రాజవొమ్మంగి మండలంలోకి వస్తుందని చెప్తున్నారు. అనేకసార్లు రెండు మండలాల అధికారులకు విన్నవించుకున్నామని తెలిపారు. చేసేదిలేక చిన్నారులను పనుల వద్దకు తీసుకు పోతున్నామని తమ ఆవేదనను వెలిబుచ్చుకున్నారు.

# గిరి బిడ్డల భవిష్యత్తుకై కెరీర్ గైడెన్స్ కు శ్రీకారం

**ఎటపాక / భద్రాచలం , విశ్వం వాయిస్ న్యూస్ :**

గిరిజన విద్యా సంస్థల్లో విద్యనభ్యసిస్తున్న గిరి బిడ్డల ఉన్నతికై భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ బి రాహుల్ తనదైన శైలిలో మాస్టర్ ప్లాన్ రూపొందించి అమలు చేస్తున్నారు. విద్యా ప్రమాణాలపై ఇప్పటికే పుస్తకాల రూపకల్పన , టీచర్లకు ప్రత్యేక శిక్షణ తరగతులు , మాతృభాషపై పట్టు కోసం రకరకాల సమాలోచనలు జరిపి సత్ఫలితాలను సాధించిన ఐటీడీఏ పీవో బి.రాహుల్ గిరిజన విద్యా సంస్థల్లో మరో నూతన ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ పూర్తి చేస్తున్న గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు ఉద్యోగ,ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవటంలో వైఫల్యం చెందుతున్నారని భావించిన పిఓ వారికి కెరీర్ గైడెన్స్ పై అవగాహన ఇచ్చే కార్యక్రమానికి పూనుకున్నారు. టెన్త్, ఇంటర్, డిగ్రీ తర్వాత ఏఏ కోర్సులు చదవవచ్చు. వాటి వల్ల ప్రయోజనం ఏమిటి , ఉద్యోగ , ఉపాధి సౌకర్యాలపై సమాచారంతో కూడిన ఫ్లెక్సీలను గిరిజన విద్యా సంస్థల్లో

- రంగంలోకి భద్రాచలం ఐటిడిఏ పీవో రాహుల్
- విద్యా సంస్థల్లో మాస్టర్ ప్లాన్ అమలయ్యేలా చర్యలు
- విద్య , ఉద్యోగ సమాచారంపై ఫ్లెక్సీలు రూపకల్పన
- పీవో రాహుల్ చర్యలతో సత్ఫలితాలు

పెట్టి గిరి బిడ్డలకు కెరీర్ గైడెన్స్ పై పూర్తి సమాచారం అందించే ప్రయత్నానికి పిఓ నడుం బిగించారు. భద్రాచలం పట్టణంలోని ఏజీహెచ్ఎస్ బాలికల ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం నాడు కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం ఐటిడిఏ పిఓ బి.రాహుల్ లాంఛనంగా ప్రారంభించారు. వివిధ శాఖల అధికారులు , ఉద్యోగులు తాము ప్రభుత్వ కొలువులు ఎలా సాధించామో ఈ సందర్భంగా వారి అనుభవాలను బాల బాలికలకు ప్రత్యక్షంగా వివరించారు. విద్యార్థినిలు భవిష్యత్తులో వారు ఏ ఉద్యోగంలో స్థిరపడాలని అనుకుం టున్నారో వారి మాటల్లో అధికారులకు తెలియజేశారు. కొందరు విద్యార్థులు కలెక్టర్ ఉద్యోగం చేస్తానని తెలుపగా ఐఏఎస్, ఐపీఎస్ ఉద్యోగం




సాధించడానికి ఎటువంటి సాధన చేయాలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ విపులంగా విద్యార్థినులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారినీలు మణెమ్మ, విజయలక్ష్మి, ఆర్సిఓ గురుకులం నాగార్జునరావు, ఐటీడీఏ స్పెషల్ ఆఫీసర్లు, ఏటిడివోలు, వివిధ శాఖల నుండి వచ్చిన అధికారులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బర్డ్స్ ఫ్లూ వల్ల గుడ్లు, చికెన్ తినడం మానక్కరలేదు

## - 75 డిగ్రీల సెంటిగ్రేడ్ వద్ద వీటిని బాయిల్ చేసి ఏ సమస్య లేకుండా తినొచ్చు





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**

తూర్పుగోదావరిజిల్లాలో బర్డ్ ఫ్లూ విస్తృతంగా ఉన్నా చికెన్ గుడ్డు తినడం మానేయాల్సిన అవసరం ఏమాత్రం లేదని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాజమండ్రి వైద్యులు ధైర్యం చెబుతున్నారు. రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఐఎంఎ రాజమండ్రి అధ్యక్షుడు డాక్టర్ పిడుగు విజయ భాస్కర్, ప్రతినిధులు డాక్టర్ గుప్తా డాక్టర్ వడ్డాది సురేష్ డాక్టర్ శెషాద్రిరెడ్డి మాట్లాడారు.75 డిగ్రీల సెంటిగ్రేడ్ వద్ద వీటిని బాయిల్ చేసి ఏ సమస్య లేకుండా తినొచ్చు అన్నారు. ఏవిఎన్ ఇన్ఫ్లుఎంజా వైరస్ కోళ్ల నుంచి మనుషులకు ట్రాన్స్మిట్ కాదని స్పష్టం చేశారు. పౌల్ట్రీ లో పనిచేసే వారంతా మాస్కులు ,గ్లౌజులు ధరించాలని అవసరమైన వ్యాక్సిన్లు వేయించుకుంటే సరిపోతుందని అన్నారు. దీర్ఘకాలిక వ్యాధులు, క్యాన్సర్,బీపీ, షుగర్ ఉన్నవారు,రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు కొంచెం జాగ్రత్తగా ఉండాలని సూచించారు.,తగిన జాగ్రత్తలు తీసుకుంటే బర్డ్ ఫ్లూ వైరస్ వలన ప్రజలకు ఎటువంటి హాని ఉండదని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ స్పష్టం చేసింది. చికెన్, కోడి గ్రుడ్డు ఉడికించి తింటే ఆరోగ్యమే తప్ప హాని ఉండదని అన్నారు.గోదావరి జిల్లాలను వణికిస్తున్న బర్డ్ ఫ్లూ వైరస్ పై ప్రజల్లో అవగాహన కల్పించడానికి రాజమండ్రిలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ముందుకు వచ్చిందన్నారు. మీడియా సమావేశంలో డాక్టర్ పాండురంగ రాజు, డాక్టర్ సుమన్, డాక్టర్ అనసూరి ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల హృదయాల్లో చిరస్మరణీయుడు రాజబాబు

## - ఘనంగా హాస్యనటుడు రాజబాబు 42వ వర్ధంతిలో అభిమానులు నివాళులు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**

ప్రముఖ హాస్యనటుడు రాజ బాబు 42వ వర్ధంతి సందర్భంగా రాజమ హేంద్రవరం గోదావరి గట్టున ఉన్న ఆయన విగ్రహానికి పలువురు అభి మానులు ఘనంగా నివాళు లర్పించారు. సోద రుడు బాబీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్ర మంలో మేనల్లుడు బిఎస్ఎన్ఎల్ వాసు, రాజబాబు మిత్రమండలి మునిని వెంకటేశ్వరరావు (బాబులు), సుందరం, కట్టా చంద్రరావు, పట్నాయక్, గణేష్, బాలాజీ, చత్రపతి శివాజీ తదితరులు రాజబాబు విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. రాజబాబు 42వ వర్ధంతి సంద ర్భంగా నివాళులు అర్పించడం చాలా బాధాకరంగా ఉందని, ప్రేక్షకులకు మరిచిపోలేనన్నీ నవ్వులు పంచిన రాజబాబు అతి చిన్న వయసులో 47 సంవత్సరాలకే మన నుంచి దూరం కావడం చాలా ఆవేదన కలిగిస్తోందన్నారు. 1983 ఫిబ్రవరి 14వ తేదీన హైదరాబాద్ సెయింట్ థెరిస్సా హాస్పటల్లో తుది శ్వాస విడిచి మన నుంచి దూరమయ్యారని తెలిపారు. తెలుగు చిత్రసీమ ఉన్నంత వరకు ఆయన చిత్రాల ద్వారా పండించిన నవ్వులు ప్రేక్షకుల హృదయాల్లో చిరస్మరణీయంగా ఉంటాయన్నారు. 550 చిత్రాలకు పైగా నటించి ప్రేక్షకులను అలరించారని కొనియాడారు. ఆయన చేసిన గుప్తదానాలు ఇప్పటికీ గుర్తు చేసుకుంటూ అందరి మనస్సుల్లో నిలిచిపోయారని, ఆయన ఆశీర్వాదంతో కుటుంబ సభ్యులు ముందుకు సాగుతు న్నారన్నారు. ఆయన చిన్న వయసులోనే ఎంతో సేవ, పేరు ప్రఖ్యా తులు సంపాదించుకుని అనంత శిఖరాలకు ఎదిగారని చెప్పడం అతిశయోక్తి కాదని పేర్కొన్నారు.

# దళిత బిడ్డ బుల్లెట్ నడపకూడదా..

- దళిత విద్యార్థి చేతులు నరకడం అమానుషానికి పరాకాష్ట
- యూపీలో గర్రం ఎక్కాడని చంపేశారు.
- స్వాతంత్ర్యం వచ్చి 77 ఏళ్ళయినా సమాజంలో ఈ వివక్ష ఏమిటి
- గెలిచిన దళిత సర్పంచిని గుళ్ళోకి రానివ్వలేదు
- సుప్రీంకోర్టు ఈ వివక్ష తొలగించదా?
- వివక్ష పోవాలంటే ప్రభుత్వాల్లో చిత్తశుద్ధి ఉండాలి
- మాజీ ఎంపీ జి.వి.హర్షకుమార్

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**

తమిళనాడులో కాలేజీలో డిగ్రీ చదువుతున్న దళిత విద్యార్థి బుల్లెట్ వేసుకు వెళుతున్నాడని (నడుపుతున్నాడని) రెండు చేతులు నరకడం అమానుషానికి పరాకాష్ట అని మాజీ ఎంపీ, జి.వి.హర్షకుమార్ తీవ్ర ఆందోళన వ్యక్తంచేశారు. దళిత బిడ్డ బుల్లెట్ నడపకూడదా అని ఆయన ప్రశ్నించారు.రాజీవ్ గాంధీ కళాశాలలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 77 ఏళ్ళయినా సమాజంలో ఇంకా ఈ వివక్ష ఏమిటని నిలదీశారు. గతంలో ఉత్తరప్రదేశ్ లో గుర్రం ఎక్కాడని ఒక పెళ్ళి కొడుకుని చంపేశారు. దళితులు బుల్లెట్ నడపకూడదా, గుర్రం ఎక్కకూడదా అని తీవ్ర స్వరంతో ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వాలను తప్పు పట్టడం కాదు. సమాజంలో జరుగుతున్న పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటున్నాయి. ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే ఈ వివక్ష పోతుందని ఆయన వ్యాఖ్యా నించారు.సుప్రీం కోర్టు పక్షపాత దృష్టితో ఎస్సీ చట్టాలను నీరుగార్చే పనిలో ఉందని ఆరోపించారు. ఎస్సీలను ఫోన్ లో దూషిస్తేనే ఒకప్పుడు తప్పు, అట్రాసిటీ చట్టం వర్తించేది.కాని ఇప్పుడు పదిమందిలో దూషిస్తేనే ఎట్రాసిటీ వర్తిస్తుందనే విధంగా తీర్పు ఉందని ఆవేదన వ్యక్తంచేశారు. వెంటనే స్టేషన్ బెయిల్ ఇచ్చేస్తున్నారు.సుప్రీం కోర్టుకాని హైకోర్టు కాని వివక్షను తొలగించాలను కుంటున్నాయా ప్రోత్సాహించాలను కుంటున్నాయా అనేది అర్థం కావడం లేదన్నారు.చుండూరులో ఊచకోత జరిగితే నిందితులను నిర్దోషులుగా విడుదల చేశారు.ఇక్కడ చనిపోయినవారు ఉన్నారు. ఇప్పటికీ ముద్దాయిలను




పట్టుకోలేదు.ఈ సంఘటనల మీద ఇలాంటి తీర్పులు వస్తుంటే ఇక దళితులకు రక్షణ ఏముంటుందని హర్షకుమార్ నిలదీశారు.నిన్న కూడా టీడీపీ నాయకుడు పట్టాభి వంశీ అరెస్టు విషయంలో ఎస్సీ హత్యలు, అత్యాచారాలు గురించి ప్రస్తావించారు.టీడీపీ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు అయింది.గత ప్రభుత్వ హయాంలో ఎస్సీలకు జరిగిన అన్యాయంపై ఒక్క కేసు అయినా రీ ఓపెన్ చేశారా అని ప్రశ్నించారు.డాక్టర్ సుధాకర్, కేసు,చీరాల కిరణ్ కుమార్ కేసు,స్నేహలత కేసు కాని, మలకపల్లిలో ఉన్న గెడ్డం బుల్లయ్య కేసు కాని రీ ఓపెన్ చేశారా? చేయలేదు. ఆ కేసులను ఉపయోగించుకుని అధికారంలోకి వచ్చారు.కాని మీ తెలుగుదేశం వారిపైన జరిగిన కేసుల్లో మాత్రం కిందా మీదా పడి ప్రత్యర్థులను అరెస్టు చేస్తున్నారని మండిపడ్డారు.మీరు పగ తీర్చుకోవడానికి చట్టాన్ని వాడుకుంటున్నారు తప్పితే అన్యాయం జరిగిన దళితుల కేసులు ఒక్కటైనా రీ ఓపెన్ చేశారా అని హర్షకుమార్ నిలదీశారు. ప్రభుత్వాలే ఇలా చేస్తుంటే సమాజంలో ఎస్సీల పట్ల వివక్ష అనేది ఎలా పోతుందని విచారం వ్యక్తంచేశారు.వివక్ష పోవాలంటే ప్రభుత్వాల్లో చిత్తశుద్ధి ఉండాలి.పథకాలు ఇవ్వడం కాదు.పథకాలతో పాటు వివక్షతను పోగొట్టే విధంగా మానవత్వంతో వ్యవహరించా లని సూచించారు. ఇప్పటికీ ఎస్సీలను గుళ్ళకు వెళ్ళనివ్వడం లేదు.చాలా చోట్ల గుళ్ళలోకి రానివ్వడం లేదు.కర్నూలులో సర్పంచిగా ఎన్నికైనా వెంటనే గుళ్ళోకి వెళితే అతనికి ఫైన్ వేశారు. అందుకే కోర్టుల్లోను ప్రభుత్వాల్లోను మార్పు రావాలి.ఆ దిశగా ఆలోచించాలని హర్షకుమార్ కోరారు.

## శ్రీవల్లీ దేవసేనా సమేత నాగబంధ సుబ్రహ్మణ్యేశ్వరి

# ఆలయ వార్షికోత్సవంలో లక్ష్మీ గణపతి హెూమం

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**

స్థానిక కోరుకొండ రోడ్లో వేంచేసియున్న శ్రీవల్లీ దేవసేనా సమేత నాగబంధ సుబ్రహ్మణ్యేశ్వరి ఆలయ వార్షికోత్సవాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం 8 గంటల నుంచి స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం ఆలయం ఆవరణలో వంశ పారంపర్య ధర్మకర్త ఇసుకపల్లి సుబ్రహ్మణ్యం, పద్మినికుమారి, సత్తి శ్రీనివాస్, వెంకట పద్మ దంపతుల చేతులమీదుగా లక్ష్మీ గణపతి హెూమం, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి హెూమం, నక్షత్ర హెూమం, నవగ్రహ హెూమాలు భక్తి శ్రద్ధలతో జరిపించారు. ఆలయ ప్రధాన అర్చకుడు నాగసుబ్రహ్మణ్య శర్మ, పవన్కుమార్లు స్వామి వారికి రుద్రాభిషేకం నిర్వహించారు. ఇసుకపల్లి సుబ్రహ్మణ్యం దంపతులు, సత్తి శ్రీనివాస్ దంపతులతో వేద పండితులు మోహన్ శర్మ, హర్ష హెూమాలు నిర్వహింప చేసారు. టీటీడీకి చెందిన సుబ్రహ్మణ్య ఘనాపాఠి వేదాశీర్వచనం అంద



చేసారు. భక్తులందరికి సకల శుభాలు కలగాలని, ఆయురారోగ్యాలతో తులతుగాలని ఆకాంక్షిస్తూ రుద్రాభిషేకం, హెూమాలు ఘనంగా జరిపించారు. అనంతరం భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం జరిగింది. పంతం ట్రస్టు చైర్మన్ పంతం కొండలరావు, మాజీ కార్పొరేటర్ ఇసుకపల్లి శ్రీనివాస్, శ్రీపాద మోహన్, నామన వాసు, ఇసుకపల్లి విజయకుమార్, వీర్రాజు, ఇసుకపల్లి అనిల్, సుంకర బుజ్జి, సాయి, నాగరాజు, కిషోర్,రాము, సురేష్, దుర్గారావు, గౌతమ్, జాబిల్లి,లలితానగర్ ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు, పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# హిట్ మూవీ ఓటీటీ అప్డేట్



కిచ్చా సుదీప్ హీరోగా విజయ్ కార్తికేయన్ దర్శకత్వంలో రూపొందిన మ్యాక్స్ మూవీ గత ఏడాది చివర్లో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. క్రిస్మస్ కానుకగా వచ్చిన మాక్స్ సినిమాకు కన్నడ ప్రేక్షకులతో పాటు అన్ని భాషల ప్రేక్షకుల నుంచి ప్రశంసలు దక్కాయి. తెలుగులో రాజమౌళి ట్వీట్ కారణంగా మంచి వసూళ్లు నమోదు అయ్యాయి. సుదీప్ కెరీర్‌లో బిగ్గెస్ట్ కలెక్షన్స్ సాధించిన సినిమాల జాబితాలో మాక్స్ నిలిచింది. నాలుగు వారాల్లో మ్యాక్స్ ఓటీటీ స్ట్రీమింగ్ అవుతుందని అంతా భావించారు. కానీ ఇప్పటి వరకు మాక్స్ ను ఓటీటీ ద్వారా స్ట్రీమింగ్ చేయక పోవడం పట్ల అభిమానులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎట్టకేలకు కిచ్చా సుదీప్ 'మ్యాక్స్' సినిమా ఓటీటీ స్ట్రీమింగ్ అప్‌డేట్ అధికారికంగా వచ్చింది. ప్రముఖ ఓటీటీ జీ5 ద్వారా ఈ సినిమాను రేపటి నుంచి స్ట్రీమింగ్ చేయబోతున్నారు. ఫిబ్రవరి 15 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్న ఈ సినిమా కచ్చితంగా ఓటీటీ ప్రేక్షకులను అలరిస్తుందనే విశ్వాసంను మేకర్స్ వ్యక్తం చేస్తున్నారు. మ్యాక్స్ సినిమా థియేటర్ రిలీజ్ అయినప్పటి నుంచి కూడా కన్నడంతో పాటు ఇతర భాషల్లోనూ ఓటీటీలో స్ట్రీమింగ్ అయినప్పుడు చూడాలని చాలా మంది ఎదురు చూస్తున్నారు. థియేట్రికల్ రిలీజ్ కంటే ఈమధ్య కాలంలో ఓటీటీ స్ట్రీమింగ్ కోసం ఎక్కువ మంది ఎదురు చూస్తున్నారు. జీ 5 ద్వారా ఫిబ్రవరి 15 సాయంత్రం 7.30 స్ట్రీమింగ్ కాబోతుంది.

## మెగా పవర్ స్టార్ కోసం ముగ్గురు క్యూలో !

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ఎంత బిజీ హీరో అన్నది చెప్పాల్సిన పనిలేదు. ప్రస్తుతం బుచ్చిబాబుతో తన 16వ సినిమా ఆన్ సెట్స్ లో ఉంది. ఇది పూర్తయిన వెంటనే సుకుమార్ తో 17వ సినిమా మొదలు పెడతాడు. ఈ రెండు సినిమాలు పూర్తి చేసి రిలీజ్ అవ్వడనికి ఎలా లేదన్నా? మూడేళ్లకు పైగా సమయం పడుతుంది. అయినా చరణ్ కోసం క్యూలో ఉన్న దర్శకులు చాలా మంది ఉన్నారు. చరణ్ ఐదేళ్ల తర్వాత డేట్లు ఇచ్చినా? పర్వాలేదు మేము వెయిట్ చేస్తాం అని కాచుకుని కుర్చున్నారు కొందరు. అందులో ఈ ముగ్గురు దర్శకులు కాస్త ముందున్నట్లు కనిపిస్తోంది. బాలీవుడ్ స్టార్ మేకర్ నికిల్ నగేష్ చరణ్ ఇమేజ్ కి తగ్గ ఓ డిఫరెంట్ స్టోరీ సిద్దం చేసి పెట్టాడట. అది పౌరాణిక నేపథ్యంలో సాగే కథ అని సమాచారం. చరణ్ కి వినిపించాడా? లేదా? అన్నది క్లారిటీ లేదు గానీ..వింటే మాత్రం నో చెప్పకుండా ఒప్పుకుంటాడు అనే కాన్ఫిడెన్స్‌తో నిఖిల్ ఉన్నట్లు బాలీవుడ్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. అలాగే తెలుగు నుంచి హాయ్ నాన్న ఫేం శౌర్యువ్ సెకెండ్ ప్లేస్‌లో ఉన్నాడు. హాయ్ నాన్నతో శౌర్యువ్ కి దర్శకుడిగా మంచి పేరొచ్చింది. ఆ సినిమా కమర్శియల్ గా సక్సస్ అవ్వలేదు గానీ విమర్శకుల ప్రశంస లందుకున్నాడు. ఈ నేపథ్యంలో శౌర్యువ్ కూడా చరణ్ కోసం ఓ స్టోరీ సిద్దం చేసి పెట్టాడట.



## సామాజిక ప్రభావశీలి కేతికా శర్మ



కేతికా శర్మ తెలుగు చిత్రసీమలో అనేక చిత్రాలలో తన పాత్రలతో ప్రసిద్ధి చెందిన యువ కథానాయిక. ఆమె రొమాంటిక్, రంగా రంగ వైభవంగా చిత్రాలతో కీర్తిని పొందింది మరియు తరువాత బ్రో చిత్రంలో కనిపించింది. పవన్ కళ్యాణ్ సినిమాలో భాగమయ్యే అదృష్టం ఆమెకు దక్కింది. ఆమె న్యూఢిల్లీకి చెందినది కానీ దక్షిణాదిలో కెరీర్‌ను కలిగి ఉంది. కేతిక మోడల్‌గా కెరీర్ ప్రారంభించింది. ఆమె సామాజిక ప్రభావశీలిగా పరిచయం చేయబడింది. ఆ తర్వాత తన డబ్స్‌మాష్ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. సినిమాల్లో నటించేందుకు ఆమెకు చాలా ఆఫర్లు వచ్చాయి. అలా ఆమె ప్రధాన స్రవంతి సినిమాల్లోకి ప్రవేశించింది. కేతికా శర్మ 2021లో ఆకాష్ పూరి సరసన రొమాంటిక్ చిత్రంతో తొలిసారిగా నటించింది. తర్వాత ఆమె లక్ష్యం అనే సినిమా చేసింది, అందులో ఆమె నాగశౌర్యతో రొమాన్స్ చేసింది. పంజా వైష్ణవ్ తేజ్‌తో కలిసి నటించింది. బ్రో సినిమాలో నటించిన తర్వాత ఇతర భాషల్లోకి అడుగుపెట్టింది. కేతికా శర్మ యొక్క ఇన్‌స్టాగ్రామ్ ఫోటోలు ప్రతి షాట్‌లో ఆమె శక్తివంతమైన వ్యక్తిత్వాన్ని సంగ్రహిస్తూ విశ్వాసం మరియు మనోజ్ఞతను ప్రసరింపజేస్తాయి. సాధారణ వీధి దుస్తులు నుండి ఆకర్షణీయమైన దుస్తుల వరకు, ఆమె పోస్ట్‌లు ఆమె పాపము చేయని ఫ్యాషన్ సెన్స్ మరియు అప్రయత్నమైన అందాన్ని ప్రదర్శిస్తాయి. ప్రతి చిత్రం దయ మరియు వినోదం యొక్క సంపూర్ణ సమ్మేళనంగా ఉంటుంది, తద్వారా ఆమె స్ఫూర్తికి స్థిరమైన మూలాన్ని అందిస్తుంది.

## క్రీడా వాయిస్

### ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా ఆదుకోండి... ఏపీ ప్రభుత్వానికి గోల్డ్ మెడలిస్ట్ రిక్వెస్ట్ !




ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నానని, తనను ఆదుకోవాలని భారత హర్డిల్ క్వీన్, తెలుగు తేజం జ్యోతి యర్రాజీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరింది. ఆర్థిక భద్రత లేకపోవడం వల్ల తన కుటుంబం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటుందని జ్యోతి యర్రాజీ ఆవేదన వ్యక్తం చేసింది. విశాఖపట్టణానికి చెందిన 25 ఏళ్ల జ్యోతి యర్రాజీ.. ఉత్తరఖాండ్‌లోని డెహ్రాడూన్ వేదికగా జరుగుతున్న 38వ నేషనల్ గేమ్స్‌లో రెండు స్వర్ణ పతకాలు సాధించింది. 100 మీటర్ల హర్డిల్‌ను 13.10 సెకండ్లలోనే పూర్తి చేసి నేషనల్ గేమ్స్ రికార్డ్‌ను బ్రేక్ చేసింది. ఈ ప్రదర్శనతో సౌత్‌కొరియా వేదికగా జరగబోయే ఏషియన్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్ 2025కు అర్హత సాధించింది. 200 మీటర్ల హర్డిల్స్ ఈవెంట్‌లోనూ జ్యోతి యర్రాజీ విజేతగా నిలిచింది. 23.35 సెంకండ్లలోనే రేసును పూర్తి చేసింది. చైనా వేదికగా జరిగిన 2023 ఆసియా గేమ్స్‌లోనూ జ్యోతి యర్రాజీ 100 మీటర్ల హర్డిల్స్‌లో సిల్వర్ మెడల్ సాధించింది. పారిస్ ఒలింపిక్స్ 2024లోనూ భారత్ తరఫున హర్డిల్స్ ఈవెంట్‌లో బరిలోకి దిగింది.సెక్యూరిటీ గార్డ్ కూతురు.. ఇన్ని ఘనతలు సాధించినా జ్యోతి యర్రాజీ ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతోంది. జ్యోతి యర్రాజి తండ్రి సూర్యనారాయణ స్థానికంగా సెక్యూరిటీ గార్డు. అతని వేతనం నెలకు రూ. 7000. తల్లి పేరు కుమారి. ఆమె ఓ ప్రైవేట్ ఆసుపత్రి లో పని చేస్తోన్నారు. ఆమెకు చాలి చాలని జీతం. రిలయన్స్ ఫౌండేషన్ యూత్ స్పోర్ట్స్ సహకారంతో జ్యోతి యర్రాజీ అథ్లెటిక్స్‌లో రాణిస్తోంది. ఆమెకు సంబంధించిన ట్రైనింగ్, న్యూట్రిషన్ రిలయన్స్ ఫౌండేషన్ చూసుకుంటుంది. నెలకు రూ.27వేల రూపాయల వేతనం మాత్రమే జ్యోతికి వస్తోంది. తన కుటుంబానికి ఆర్థిక భద్రత లేకపోవడం తన కెరీర్‌కు అడ్డంకిగా మారిందని జ్యోతి ఆవేదన వ్యక్తం చేసింది. ఏపీ ప్రభుత్వం నుంచి తనకు ఎలాంటి ఆర్థిక సాయం అందలేదని, కనీసం ఓ మంచి ఉద్యోగమైనా ఇవ్వాలని ఆమె రిక్వెస్ట్ చేసింది.

## ఆస్ట్రేలియాను చిత్తు చేసిన శ్రీలంక.. వన్డే సిరీస్ క్లీన్ స్వీప్ !

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ప్రారంభానికి ముందు వన్డే ప్రపంచకప్ ఛాంపియన్ ఆస్ట్రేలియాకు ఊహించని పరాజయం ఎదురైంది. శ్రీలంక పర్యటనలో రెండు వన్డేల సిరీస్‌లో ఆసీస్ 0-2తో క్లీన్ స్వీప్ అయ్యింది. శుక్రవారం జరిగిన రెండో వన్డేలో శ్రీలంక 174 పరుగుల భారీ తేడాతో ఆస్ట్రేలియాను చిత్తు చేసింది. ఈ గెలుపుతో రెండు వన్డేల సిరీస్‌ను శ్రీలంక కైవసం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన శ్రీలంక నిర్ణీత 50 ఓవర్లలో 4 వికెట్లకు 281 పరుగులు చేసింది. కుశాల్ మెండీస్(115 బంతుల్లో 11 ఫోర్లతో 101) సెంచరీతో చెలరేగగా.. చరిత్ అసలంక(66 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్స్‌లతో 78 నాటౌట్), నిషాన్ మధుషంక(70 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 51) హాఫ్ సెంచరీలతో రాణించారు. ఆస్ట్రేలియా బౌలర్లలో బెన్, ఆరోన్ హార్డీ, సీన్ అబాట్, ఆడమ్ జంపా తలో వికెట్ తీసారు. అనంతరం లక్ష్యచేధనకు దిగిన ఆస్ట్రేలియా 24.2 ఓవర్లలో 107 పరుగులకు కుప్పకూలింది. కెప్టెన్ స్టీవ్ స్మిత్(34 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 29), జోష్ ఇంగ్లీస్(27 బంతుల్లో 4 ఫోర్లతో 22) టాప్ స్కోరర్లుగా నిలవగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. ట్రావిస్ హెడ్(18), గ్లేన్ మ్యాక్స్‌వెల్(1) తీవ్రంగా నిరాశపరిచారు. శ్రీలంక బౌలర్లలో దునిత్ వెల్లలగే(4/35) నాలుగు వికెట్లు తీయగా.. వానిందు హసరంగా, అసితా ఫెర్నాండో మూడేసి వికెట్లు పడగొట్టారు. మరో ఐదు రోజుల్లో ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి తెరలేవనుండగా.. ఈ పరాజయం ఆసీస్ ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీయనుంది. ఇప్పటికే



కెప్టెన్ ప్యాట్ కమిన్స్, స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్, మార్కస్ స్టోయినీస్, జోష్ హజెల్ వుడ్ ఈ టోర్నీకి దూరమైన విషయం తెలిసిందే. అనుభవం కలిగిన ఆటగాళ్లు లేకుండా ఛాంపియన్స్ ట్రోఫీ బరిలోకి దిగుతున్న ఆసీస్.. తాజాగా పసికూన శ్రీలంక చేతిలో ఓడటం చర్చనీయాంశమైంది. దిగ్గజ ప్లేయర్ సనత్ జయసూర్య శ్రీలంక హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆ జట్టు సంచలన ప్రదర్శన చేస్తోంది. ఆయన పర్యవేక్షణలో భారత్‌పై వన్డే సిరీస్ గెలిచిన శ్రీలంక, ఇంగ్లండ్, న్యూజిలాండ్‌లపై టెస్ట్ సిరీస్‌లు సొంతం చేసుకుంది. వెస్టిండీస్‌పై టీ20, వన్డే సిరీస్‌తో పాటు న్యూజిలాండ్‌పై వన్డే సిరీస్ గెలిచింది. ఆ జట్టుతో టీ20 సిరీస్ సమం చేసుకున్న శ్రీలంక.. తాజాగా ఆసీస్‌ను చిత్తు చేసి ఛాంపియన్స్ ట్రోఫీలో తమను ఏ మాత్రం తక్కువ అంచనా వేయవద్దని ప్రత్యర్థులను హెచ్చరించింది.

## బంపర్ ఆఫర్.. 53 శాతం ప్రైజ్‌మనీ పెంపు.. ఎన్ని కోట్లంటే ?



ప్రతిష్టాత్మక ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ మరో నాలుగు రోజుల్లో ప్రారంభం కానుంది. ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభం కానుంది. అయితే తాజాగా ఛాంపియన్స్ ట్రోఫీ ప్రైజ్ మనీ వివరాలను ఐసీసీ అధికారికంగా ప్రకటించింది. గతంలో పోలిస్తే ప్రస్తుతం దాదాపు 53 శాతం ప్రైజ్ మనీని పెంచినట్లు తెలిపింది. అత్యుత్తమ జట్లు మాత్రమే తలపడే ఛాంపియన్స్ ట్రోఫీ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ మెగా టోర్నీలో పోరు హోరాహోరీగా ఆసక్తికరంగా సాగుతుంటుంది. బౌలర్లపై పైచేయి సాధించేందుకు బ్యాటర్లు, బ్యాటర్లను బోల్తా కొట్టించేందుకు బౌలర్లు తీవ్రంగా కష్టపడుతుంటారు. మొత్తంగా 8 జట్లు పోటీపడే ఈ మెగా ఈవెంట్ లో ప్రతీ టీమ్ కూడా ఈ ట్రోఫీలో విజయం సాధించాలని తీవ్రంగా పోరాడుతుంటాయి. మరి ఈ ట్రోఫీ విజేతకు ఈ సారి ప్రైజ్ మని ఎంత ఇవ్వనున్నారో అధికారికంగా ప్రకటించింది ఐసీసీ.

ప్రైజ్ మనీ వివరాలు ఇవే:

విజేత ప్రైజ్ మనీ : రూ.20.8 కోట్లు, రన్నరప్ ప్రైజ్ మనీ : రూ.10.4 కోట్లు, సెమీ ఫైనలిస్టు ప్రైజ్ మనీ: ఒక్కో జట్టుకు రూ. 5.2 కోట్లు, ఐదో స్థానం, ఆరో స్థానంలో ఉన్న జట్లకు : రూ.3 కోట్లు, ఏడు, ఎనిమిదో స్థానాల్లో ఉన్న జట్లకు : రూ.1.2 కోట్లు, ప్రతి మ్యాచ్ కు ప్రైజ్ మనీ : రూ.29 లక్షలు

గతసీజన్ లో ప్రైజ్ మనీ ఎంతంటే?

2017 ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో విజేతగా నిలిచిన పాకిస్థాన్ కు రూ. 14.18 కోట్లను ప్రైజ్‌మనీగా ఇచ్చారు. రన్నరప్ భారత్‌కు రూ.7 కోట్లు అందింది. సెమీస్‌కు అర్హత సాధించిన ఇంగ్లాండ్, బంగ్లాదేశ్‌కు తలో రూ.3 కోట్లు, ఐదు, ఆరు స్థానాల్లో నిలిచిన ఆస్ట్రేలియా, సౌతాఫ్రికాకు చెరో రూ.58 లక్షలు, చివరి రెండు స్థానాల్లో నిలిచిన శ్రీలంక, న్యూజిలాండ్‌కు రూ.39 లక్షలు ఇచ్చారు.

విశ్వంవాయిస్
తెలుగుదినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు

భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైం వాయిస్
కెరీర్ వాయిస్
క్రీడా వాయిస్
హెల్త్ వాయిస్
కిడ్స్ వాయిస్
కిసాన్ వాయిస్
సక్సెస్ వాయిస్
తీర్పు వాయిస్
వనిత వాయిస్
విద్యా వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by **KHANDAVELLI SUNIL KUMAR,** H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: **KHANDAVELLI SUNIL KUMAR.** RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com